జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 292 విశాఖపట్నం | గురువారం 07 జులై 2022 | 8 పేజీలు | వెల : 5.00

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763




## 26 జగనన్న టౌన్‌షిప్‌లు

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: అమరావతి టౌన్‌షిప్‌లో ప్లాట్లకు గిరాకీ పెరిగింది. ఇప్పటి వరకు మంగళగిరికే పరిమితమైన టౌన్‌షిప్‌లు త్వరలో సీఆర్‌డీఏ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుపుతోంది.. ఇందులో భాగంగా అందుబాటులో ఉన్న భూములకు సంబంధించిన వివరాలు, టౌన్‌షిప్‌ల ప్రతిపాదనలు చేయాల్సిందిగా ఆయా జిల్లాల కలెక్టర్లను కోరింది. ఇప్పటికే ఆరు నియోజకవర్గాల్లో టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు కలెక్టర్లు ప్రతిపాదనలు పంపారు. కాగా తాడేపల్లి- మంగళగిరి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నవులూరు వద్ద మధ్యతరగతి వర్గాల కోసం అమరావతి టౌన్‌షిప్‌లో ఎంఐజీ లేఅవుట్లలో ప్లాట్లను సీఆర్‌డీఏ అమ్మకానికి నిలిపింది. తొలివిడత 119 మంది ఎంపికైన వారికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) కమిషనర్ వివేక్ యాదవ్ తెలిపారు.తొలివిడత ఎంఐజీ లేఅవుట్లలో 147 మంది దరఖాస్తు చేసుకోగా 102 మందికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో రాండమ్ లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయిస్తూ ధృవీకరణ పత్రాలు జారీ చేశామని తెలిపారు. తాజాగా మరో 17 మంది కి సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో డ్యాక్యుమెంట్లను అందజేశా మన్నారు. ఇదే టౌన్‌షిప్‌లో మొత్తం 386 ప్లాట్లతో లేఅవుట్ వేశారు. తొలివిడత 119 పోగా మిగిలిన 267 ప్లాట్లకు త్వరలో దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు కమిషనర్ వివరించారు. (మిగతా 2లో..)

## ఇద్దరు కేంద్ర మంత్రుల రాజీనామా..

### రాజీనామా చేసిన నక్వీ ఉపరాష్ట్రపతి రేసులో..



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర మంత్రి పదవికి ముక్తార్ అబ్బాస్ నక్వీ రాజీనామా చేశారు. ముక్తార్ మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రిగా వ్యవహరించారు. రాజ్యసభ ఎంపీగా ఉండి మంత్రి అయిన నక్వీ ఉపరాష్ట్రపతి రేసులో ఉన్నట్లు సమాచారం. రాజ్యసభ ఎంపీగా ఆయన పదవీ కాలం గురువారంతో ముగుస్తుంది. మంత్రిగా ముక్తార్ అందించిన సేవలను ప్రధాని మోదీ కొనియాడారు. నక్వీతో పాటు కేంద్ర స్టీల్ శాఖ మంత్రి ఆర్‌సీపీ సింగ్ కూడా కేబినెట్ నుంచి వైదొలిగారు. మోదీ 2.0 కేబినెట్‌లో స్టీల్ శాఖ మంత్రిగా ఆర్‌సీపీ సింగ్ పనిచేశారు. మంత్రివర్గంలో ఆర్‌సీపీ సింగ్, నక్వీ అందించిన సేవలను ప్రధాని మోదీ ప్రశంసించినట్లు తెలిసింది. బుధవారం జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం నక్వీ బీజేపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లి బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాని కలిశారు. ఆగస్ట్‌లో జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికలో బీజేపీ ఉపరాష్ట్రపతి అభ్యర్థి రేసులో నక్వీ కూడా ఉన్నట్లు తెలిసింది. ఆయనకు ఉపరాష్ట్రపతి దక్కని పక్షంలో గవర్నర్ లేదా లెఫ్టినెంట్ గవర్నర్‌గా పదవి దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం. (మిగతా 2లో..)

## జగన్‌తో కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి బృందం భేటీ



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి బృందం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సమావేశం అయ్యింది. బుధవారం సాయంత్రం.. క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌తో కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి మనోజ్ అహూజా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన సీఈవో, సంయుక్త కార్యదర్శి రితేష్ చౌహాన్, కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.సునీల్, నోడల్ ఆఫీసర్ అజయ్‌కరన్‌లతో కూడిన బృందం భేటీ అయ్యింది. ఈ భేటీకి వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వీసీ అండ్ ఎండీ జి శేఖర్ బాబు హాజరు అయ్యారు. ఏపీకి సంబంధించి కీలకాంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

## రాజ్యసభకు నలుగురు ప్రముఖుల నామినేట్..



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: రాజ్యసభకు నలుగురు దక్షిణాది ప్రముఖులను నామినేట్ చేసినట్టు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. వీరిలో సినిమా ఇండస్ట్రీకి చెందిన వారుండడం విశేషంగా చెప్పుకోవచ్చు. దర్శక ధీరుడు ఎస్ ఎస్‌రాజమౌళి తండ్రి కథా రచయిత అయిన విజయేంద్రప్రసాద్, మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా ఉన్నారు. మరో వ్యక్తిని స్పోర్ట్స్ పర్సన్ అయిన పీటీ ఉషా, వీ హెగ్డే ఉన్నారు. వీరి గురించి ప్రధాని ట్వీట్‌లో వెల్లడించారు. తెలంగాణ, కర్నాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇచ్చారు. వీరిని రాజ్యసభకు నామినేట్ చేస్తున్నట్టు స్వయంగా ప్రధాని మోదీ ట్వీట్ చేయడం విశేషం. రాష్ట్రపతి కోటాలో ప్రముఖులను నామినేట్ చేస్తున్నట్టు ప్రధాని మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## నేడు కడపకు జగన్



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి:కడపలో పర్యటించనున్నారు సీఎం జగన్. నేడు ఉదయం తాడేపల్లిలోని తన నివాసం నుంచి గన్నవరం విమానాశ్రయానికి ఆయన చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో కడప ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. 11 గంటలకు పులివెందులలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ కు చేరుకుని రెండు గంటల పాటు పులివెందుల మున్సిపాలిటీ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు వేంపల్లికి చేరుకుంటారు. అక్కడ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలలను ప్రారంభిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు ఇడుపులపాయకు చేరుకుంటారు. రేపు ఉదయం 8 గంటలకు ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్ కు చేరుకుని, ఆయన జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తారు. అనంతరం విజయవాడకు తిరుగుపయనమవుతారు.

## లోక్‌సభలో శివసేన కొత్త చీఫ్ విప్



ముంబై,ప్రజాపాలన ప్రతినిధి: శివసేన ఎంపీలు కూడా తిరుగుబాటు చేస్తారనే భయం ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి పట్టుకుంది. దీంతో లోక్‌సభలో కొత్త చీఫ్ విప్ పేరును ప్రతిపాదించింది. ఆ పార్టీ సీనియర్ నేత, ఎంపీ సంజయ్ రౌత్ ఈ మేరకు లోక్‌సభ స్పీకర్‌కు బుధవారం లేఖ రాశారు. భావా గాల్లీ స్థానంలో రాజన్ విచారేను చీఫ్ విప్‌గా నియమించినట్లు అందులో పేర్కొన్నారు.కాగా, 55 మంది ఎమ్మెల్యేలు ఉన్న శివసేనలో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో 40 మంది తిరుగుబాటు చేశారు. బలనిరూపణ నేపథ్యంలో సీఎం పదవికి ఉద్ధవ్ ఠాక్రే రాజీనామా చేయడంతో శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ కలిసి ఏర్పాటు చేసిన మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) ప్రభుత్వం పడిపోయింది. ఈ పరిణామాల నేపథ్యంలో బీజేపీ మద్దతుతో సీఎం అయిన షిండే ఆ పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన బలపరీక్షలో ఎలాంటి ఒత్తిడి లేకుండా నెగ్గారు.మరోవైపు ఉద్ధవ్ ఠాక్రే వెంట కేవలం 15 మంది ఎమ్మెల్యేలు మాత్రమే మిగిలి ఉన్నారు. రెండొంతుల మెజార్టీ సభ్యులు తన వెంట ఉండటంతో తామే అసలైన శివసేన అని షిండే వర్గం చెప్పుకుంటోంది. అయితే దీని కోసం ఎన్నికల కమిషన్‌ను ఆ వర్గం ఇంకా ఆశ్రయించలేదు. కాగా, షిండే సీఎంగా అనర్హుడని, రెబల్ ఎమ్మెల్యేల అనర్హతపై శివసేన దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరుగనున్నది.

## ముగ్గురు డీఎంహెచ్‌ఓల బదిలీ..



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: వైద్య ఆరోగ్యశాఖలో ముగ్గురు డీఎంఅండ్‌హెచ్‌ఓలను బదిలీ చేస్తూ ప్రిన్సిపుల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్ర బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడలో ఎన్‌బీసీపీ జేడీగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ ఆర్.రామనారాయణ రెడ్డిని చిత్తూరు డీఎంఅండ్‌హెచ్‌గా, అక్కడ పనిచేస్తున్న డాక్టర్ యు.శ్రీహరిని తిరుపతికి బదిలీ చేశారు. ఒంగోలులో విధులు నిర్వహిస్తున్న సుమయ ఖాన్ గుంటూరు డీఎంఅండ్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. వారం రోజుల్లో వీరు కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరాల్సిందిగా ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## 9 నుంచి కేఏ పాల్ 'ప్రజాయాత్ర'



విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ 'ప్రజాయాత్ర' చేపడుతున్నట్టు ఆ పార్టీ ఉభయ తెలుగు రాష్ట్రాల కో-ఆర్డినేటర్ ఎం.సుస్మిత తెలిపారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆమె యాత్ర షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ నెల 9న విశాఖపట్నంలో ప్రారంభమయ్యే ఈ యాత్ర ఈ నెల 22న కర్నూల్‌లో ముగుస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యలను కేఏ పాల్‌కు స్వయంగా తెలియజేయవచ్చని సుస్మిత తెలిపారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## గోకవరం తారక రామారావు కాలనీలో వోల్టేజ్" సమస్య పరిష్కారానికి కృషి

**గోకవరం విద్యుత్ శాఖ అధికారి టి.అశోక్ వెల్లడి**



గోకవరం జూలై 6 ప్రజా పాలన ప్రతినిధి: గోకవరం మండలంలో విద్యుత్ సమస్యలను తెలుసుకునేందుకుగాను గోకవరం మండల విద్యుత్ శాఖ అధికారి టి అశోక్ అన్ని గ్రామాలలో విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విద్యుత్ సమస్యలు తెలుసుకునే ప్రక్రియలో భాగంగా బుధవారం మధ్యాహ్నం గోకవరంలోని స్థానిక డ్రైవర్స్ కాలనీ కి విచ్చేసి అక్కడి విద్యుత్ సమస్యలను పరిశీలించారు. ఎంతోకాలంగా డ్రైవర్స్ కాలనీ ప్రజలు లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందికి గురవుతున్నారని తెలుసుకున్న ఆయన డ్రైవర్స్ కాలనీకి త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్ మరియు రెండు పోల్స్ అత్యవసరమని అన్నారు. అతి తొందరలోనే డ్రైవర్స్ కాలనీలో ఈ లోగోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామని, ఆ ట్రాన్స్ఫార్మర్ను ఎక్కడ ఉంచాలనేది స్థలం పరిశీలించి ఈ సమస్యను పరిష్కరిస్తామని అక్కడి ప్రజలకు తెలియజేశారు.. విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తానన్న విద్యుత్ అధికారి టి అశోక్ కు అక్కడి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బందితోపాటు, స్థానిక వైసిపి నాయకులు నరాలశెట్టి నరసయ్య, గౌడు మురళి, తాటికొండ సురేష్, మేక శ్రీను, చిరంజీవి యువత గోకవరం టౌన్ కన్వీనర్ మహిపాల పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ కృషి - ఎస్టీయు బాపట్ల జిల్లా కోశాధికారి ప్రభాకరరావు



చీరాల, జూలై 6, ప్రజాపాలన : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో,రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని, ఎస్.టి. యు.బాపట్ల జిల్లా కోశాధికారి వంకా.ప్రభాకరరావు అన్నారు.చీరాల పట్టణంలోని పాఠశాలల్లో సభ్యత్వక్యాంపెయిన్ నిర్వహించారు.ఈ సం దర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రాథమికపాఠశాలల విలీనాన్ని ఆపాలని, మునిసిపల్ టీచర్లకు ప్రత్యేక సర్వీస్ రూల్స్ రూపొందించాలని, ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులను చెల్లించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లాఉపాధ్యక్షుడు శివవరప్రసాద్, పట్టణశాఖ అధ్యక్షులు రమణారావు, ప్రధానకార్యదర్శి రమేష్, కోశాధికారి పవని భానుచంద్ర మూర్తి, అసోసియేట్ అధ్యక్షులు జంగిలి ఆదిశేష పాల్గొన్నారు.

## ప్లీనరీ కి ,ఆమంచి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో హాజరు కావాలి - వైసిపి నేతలు



చీరాల, జూలై 6, ప్రజాపాలన : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, ఈనెల 8,9 తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురు, విశాలమైన ప్రాంగణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో, ప్రతి ఒక్క కార్యకర్త ప్లీనరీ సమావేశానికి హాజరవుట కొరకు,ప్రతి గ్రామంలో బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.చీరాల నుంచి భారీ ర్యాలీ కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్లీనరీ సమావేశం అంటే పార్టీ కార్యకర్తలకు పండగలాంటి కార్యక్రమం అని అన్నారు.కావున ఈ ప్లీనరీ సమావేశాలకు చీరాల నియోజకవర్గం నుంచి ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో, జరుగు కార్యక్రమాలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లన్నారు. కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ మార్పు గ్రిగోరీ,ఏఎంసి డైరెక్టర్ కనపర్తి బజ్జి బాబు,చీరాల మండల జడ్పిటిసి ఆకురాతి పద్మినీ దేవి,వేటపాలెం మండల జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోదడుగు రమేష్ బాబు,మున్సిపల్ కౌన్సిలర్లు సల్లూరి సత్యానందం, ఉప్పులూరి విజయ భాస్కర్ రెడ్డి,పాపిశెట్టి సురేష్ నాయుడు,షేక్ రెహమాన్,ప్రముఖ న్యాయవాది కర్నేటి రవి,మిరియాల శ్రీనివాసరావు,షేక్ షరీఫ్,దార్ల శాస్త్రి,కోటి దాసు,డేటా దివాకర్,షేక్ సిరాజ్,కాజు పవన్,బండ్ల బాబు,మారుబొయిన వెంకటేష్ పాల్గొన్నారు.

## బాబూ జగజ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు



అనంతపురం, ప్రజాపాలన ప్రతినిధి : బాబూజీ ఆదర్శ సేవా సంఘం ఆధ్వర్యంలో మాజీ ఉపప్రధాని, ఓటమేరుగని రాజకీయ యోధుడు డా బాబూ జగజ్జీవన్ రామ్ వర్ధంతి నివాళి కార్యక్రమం, అనంతపురం మునిసిపల్ ఆఫీస్ కూడలిలో ఉన్న బాబూజీ విగ్రహానికి తొలుత సంఘము ప్రధాన కార్యదర్శి యం.యస్. రామాంజనేయులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కే బి మధు,తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో యం.యస్. రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాబూజీ ఆశయాలు నెరవేర్చి కులరహిత సమాజం కోసం కృషి చేయాలని, భారత రత్న ఇచ్చి, గౌరవించాలని కోరారు.

# మత్స్యకారులకు శాపంగా మారిన పాలకుల నిర్లక్ష్యం: కొల్లు రవీంద్ర



మచిలీపట్నం టౌన్ : 06 జులై ప్రజాపాలన : బందరు మండలం క్యాంబెల్ పేటకు చెందిన బోటు సముద్రంలో ఆచూకి తప్పిపోయి 5 రోజులు గడుస్తున్నా బోటుకు సంబంధించి ఎలాంటి సమాచారాన్ని ఇంతవరకు ప్రభుత్వం కనిపెట్టలేక పోవడం పాలకుల నిర్లక్ష్యమా లేక అధికారుల వైఫల్యమా అని సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయని మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ఆక్షేపించారు. బాధిత కుటుంబాలను క్యాంబెల్ పేటలో పరామర్శించి వారికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా అధికారలు ఆలసత్వం కొట్టోచ్చినట్లు కనిపిస్తుందని స్థానికులు వాపోతున్నారు. గతంలో ఇలాంటి సంగటన జరిగితే ప్రభుత్వం అధికారులు, నాయకులు అందరూ చొరవ చూపే వారని కానీ ఇప్పుడు ప్రభుత్వం అంత వేగంగా స్పందించి గాలింపు చర్యలు చేపట్టినట్లు కనిపించడం లేదని, ఇది పాలకులకు అధికారులకు మధ్య సమన్వయము లేక పోవడమా లేక ఏమిటో అర్థం కావడం లేదని బాధితులు వాపోతున్నారు. 5 రోజులనుంచి ఆచూకీ లభించకపోయేటప్పటికీ కుటుంబసభ్యుల్లో ఆందోళన ఎక్కువతుందని కొల్లు రవీంద్ర తెలిపారు. ఇప్పటికే మా తరుపున నుండి నారా చంద్రబాబు నాయుడు గారికి తెలిపడం జరిగింది. వారు వెంటనే స్పందించి కేంద్రానికి సమాచారం ఇచ్చి సహాయక చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. పాలక ప్రభుత్వం ఇప్పటికైనా మిలటరీ, నేవీ అధికారుల సహాయం తీసుకోని గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని కోరుచున్నాం. సమయం గడిచేకొద్ది కుటుంబసభ్యుల్లో ఆందోళనతో పాటు అక్కడ బోటులో ఉన్న సభ్యులు కూడా ధైర్యాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే ఆ బోటు ఏతీరంకు చేరిందో అని ఇక్కడి పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో కలుగచేసుకొని ఉన్నతాధికారులతో సమీక్షించి మెరుగైన గాలింపు చర్యలకు ఉపక్రమించాలని కోరుతున్నామని మాజీమంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కుంచేనని, లంకె శేషగిరి రావు మరియు గ్రామ పార్టీ నాయకులు నాగుల్ మీర, వీర్రాజు, బత్తిన నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి PARS ఉద్యోగుల విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ బిహెచ్ రామచంద్ర నియామకం



అనంతపురం, జులై 06 ప్రజాపాలన ప్రతినిధి : పార్స్ వ్యవస్థాపక జాతీయ కన్వీనర్ అంబేద్కర్ టివి ఛానల్ స్నేహ క్లబ్ అధినేత డాక్టర్ కే శివ భాగ్య రావు బహుజన IRS (vrs) బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను ఐక్యం చేసి ఓటు చైతన్యంతో బహుజనులకు రాజ్యాధికారం తీసుకురావాలనే ఉద్దేశంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా డా. హెచ్.రామచంద్ర ను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన సందర్భంగా డాక్టర్ హెచ్ రామచంద్ర మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం సాదించడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వలగొండ రామకృష్ణ జిల్లా గౌరవ అధ్యక్షుడు కోటి మల్లేష్ రైల్వే ఎస్సీ ఎస్టీ ప్రధాన కార్యదర్శి మురళి ప్రముఖ కవి దాసప్ప గారి కృష్ణమూర్తి మానవ హక్కుల సంఘం నాయకుడు నారాయణస్వామి బిఎస్ఎన్ఎల్ బాబు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 8న డి.ఇ.ఓ కార్యాలయం ఎదుట జరిగే ముట్టడి ని జయప్రదం చేయండి: ప్యాప్టో



గుంటూరు:- రాష్ట్ర ప్యాప్టో పిలుపు మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా జిల్లా విద్యాశాఖాదికారి కార్యాలయం ఎదుటన ది.8-7-2022 న జరిగిన ముట్టడిని జయప్రదం చేయాలని గుంటూరు జిల్లా అధ్యక్షులు జి.వెలాంగణిరాజు పిలుపు నిచ్చారు. స్దానిక ఎపిటిఎఫ్ (1938) కార్యాలయం లో గుంటూరు పాత తాలూకా పరిధిలో ని వివిద మండలాల ఉపాధ్యాయులు లు హాజరైనారు ఈ సమావేశం లో హాజరైన రాష్ట్ర కమిటీ మెంబర్ జె.విజయానంద్ మాట్లాడుతూ డి.ఇ.ఓ ఆఫీసు ముట్టడిన జయప్రదం చేయాలనీ కోరారు.జి.ఓ 117 ను వెంటనే విరమించుకోవాలనీ,ప్రతి ఉపాద్యాయుని పని భారం తగ్గించాలనీ ప్యాప్టో జిల్లా కార్య వర్గ సభ్యులు మేకల సుబ్బారావు కోరారుఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శివ నారాయణ జె.శ్రీనివాసరావు, (తాడికొండ), కె.ప్రేమ్ కుమార్( ప్రత్తిపాడు), జె.రమేష్, డి.ఆదమ్ సాహేబ్( వట్టిచెరుకూరు) జోజప్ప( గుంటూరు నగరం) తదితరులు పాల్గొన్నారు.మేకల సుబ్బారావు ప్యాప్టో గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులు.

## డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 36వ వర్ధంతి కార్యక్రమాలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జులై 06: గుడివాడ పట్టణ వ్యాప్తంగా రాజకీయ పార్టీలు, ఎమ్మార్పీఎస్, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. గుడ్ మేన్ పేటలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాల్లో టిడిపి, వైసిపి, బిజెపి, జనసేన నాయకులు, పలు సామాజివర్గాల పెద్దలు పాల్గొని జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కంచర్ల సుధాకర్, అత్తాటి సాల్మన్ రాజు, వెంపటి సైమన్, కొడాలి రామరాజు, విక్టర్ పాల్, మామిల్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు. గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాల్లో రూరల్ మండలం వైసిపి అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, వైసిపి నాయకులు వెంపటి సైమన్, బూసి ప్రకాష రావు, చుండూరు శేఖర్, అగస్త్యరాజు కృష్ణమోహన్ తదితర నాయకులు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. జగజ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన సాగుతుందని ఈ సందర్భంగా పార్టీ నాయకులు అన్నారు. గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాలను పార్టీ నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, పార్టీ నాయకులు కొడాలి రామరాజు, దేవరపల్లి కోటి, కంచర్ల సుధాకర్, తదితర నాయకులు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. జగజ్జీవన్ రామ్ లాంటి జాతీయ నాయకుల ఆశయాల సాధనకై టిడిపి ఆవిర్భవించిందని పార్టీ నేతలు పేర్కొన్నారు. గుడివాడ బిజెపి కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమాల్లో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంగడాల సతీష్, పార్టీ నాయకులు వలపర్ల వెంకటేశ్వరరావు, కేకేడి ప్రసాద్, సుధాకర్, వంశీ, తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం బిజెపి సిద్ధాంతకర్త శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు. గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి యూత్ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రావ్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. గుడ్ మెన్ పేటలోని జగ్జీవన్ రాం, బాబ్జి యూత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, తూర్పు కృష్ణ డెల్టా మాజీ చైర్మన్ గుత్తా చంటి తదితర నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు. దేశ రాజకీయాలకే ఆదర్శనియ్యుడైన జగజీవన్ రావ్ గొప్ప వ్యక్తని బాబ్జి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పైడి ముక్కల వంశీ, గద్దం ప్రకాష్ దాస్ ,అద్దంకి కమల,మాణిక్యాలరావు దేవరపల్లి దిలీప్, తదితరులు పాల్గొన్నారు. గుడివాడ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాల్లో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ , పార్టీ నాయకులు వేమూరి త్రినాధ్, గంగాధర్ , మీరా షరీఫ్ గజేంద్ర తదితరులు పాల్గొని , జగజీవన్ రామ్ చత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.

## ఇద్దరు కేంద్ర మంత్రుల రాజీనామా..

(మొదటి పేజీ తరువాయి)

ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మంగళవారం నోటిఫికేషన్ జారీచేసింది. దీంతో నామినేషన్ల ఘట్టానికి తెరలేచింది. మొదటి రోజు ఐదుగురు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో గ్వాలియర్(మధ్యప్రదేశ్)కు చెందిన 'రామాయణి చాయ్‌వాలా'గా పేరొందిన ఆనంద్ సింగ్ కుశ్వాహా కూడా ఉన్నారు. కె.పద్మరాజన్ (సేలం-తమిళనాడు), పరేశ్‌కుమార్ నానూభాయ్ ములానీ (అహ్మదాబాద్-గుజరాత్), హెూస్మత్ విజయానంద్ (బెంగళూరు-కర్ణాటక), నాయుడుగారి రాజశేఖర్ శ్రీముఖలింగం (ఆంధ్రప్రదేశ్) కూడా నామినేషన్లు వేశారు. కుశ్వాహా రూ. 15 వేల డిపాజిట్ చెల్లించలేదు.రాజశేఖర్ ఓటర్ల జాబితాలో తన పేరుకు సంబంధించిన సర్టిఫైడ్ కాపీ సమర్పించకపోవడంతో ఆయన నామినేషన్ తిరస్కరణకు గురైంది. మిగతావారి పత్రాలు కూడా తిరస్కరణకు గురవడం ఖాయం. ఎందుకంటే అభ్యర్థిగా పోటీచేసేవారి నామినేషన్‌పై 20 మంది ఎంపీలు ప్రతిపాదకులుగా, మరో 20 మంది ఎంపీలు సమర్థకులుగా సంతకాలు చేయాలి. వీరి నామినేషన్లపై ఎంపీల సంతకాలు లేవు.కాగా.. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఈ నెల 19 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉంది. 20న వాటి పరిశీలన జరుగుతుంది. ఉపసంహరణకు చివరి తేదీ ఈ నెల 22. ఎన్నికలు అనివార్యమైతే ఆగస్టు 6న పోలింగ్ జరుగుతుంది. అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఫలితం కూడా ప్రకటిస్తారు. కొత్త ఉపరాష్ట్రపతి ఆగస్టు 11న పదవీప్రమాణం చేస్తారు. ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి పదవీకాలం ఆగస్టు 10తో ముగియనుంది. ఈ ఎన్నికల్లో పార్లమెంటు ఉభయ సభల ఎంపీలు మాత్రమే ఓటర్లు. రెండు సభల్లో పాలక ఎన్డీఏకి స్పష్టమైన మెజారిటీ ఉన్న నేపథ్యంలో ఆ కూటమి అభ్యర్థి గెలుపు ఖాయంగా కనిపిస్తోంది. నామినేటెడ్ ఎంపీలకు కూడా ఓటుహక్కు ఉంది. ఓటింగ్ బహిరంగంగా గాక రహస్యంగా జరుగుతుంది. అలాగే పార్టీలు విప్ జారీచేయరాదని ఈసీ స్పష్టం చేసింది.బలాబలాలు..లోక్‌సభలో 543.. రాజ్యసభలో 245 మంది సభ్యులు ఉన్నారు. లోక్‌సభలో ఎన్డీఏకి 336 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో బీజేపీ సభ్యులే 303 మంది ఉన్నారు. యూపీఏ సంఖ్యా బలం 91కి కాగా.. టీఎంసీ, వైసీపీ, బీజేడీ, బీఎస్పీ, టీఆర్ఎస్, టీడీపీ సహా ఇతర ఎంపీలు 97 మంది ఉన్నారు. అలాగే రాజ్యసభలో ఎన్డీఏకి 112 మంది (బీజేపీకి 91 మంది), యూపీఏకి 48, టీఎంసీ, వైసీపీ, బీజేడీ, బీఎస్పీ, టీఆర్ఎస్ సహా ఇతరులకు 73 మంది సభ్యులు ఉన్నారు. వైసీపీ, బీజేడీ, బీఎస్పీ వంటి పార్టీలు ఎన్డీఏకే మద్దతిచ్చే అవకాశం ఉంది. మహారాష్ట్రలో శివసేన చీలిక వర్గం ఎంపీలు సైతం పాలక కూటమి అభ్యర్థిని సమర్థించే వీలుంది. ఈ నేపథ్యంలోనే ఎన్డీఏ అభ్యర్థి నెగ్గడం తథ్యమని రాజకీయ వర్గాలు అంటున్నాయి.

## రెండో దశ అమ్మకానికి 26 జగనన్న టౌన్‌షిప్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ఈ లాటరీ ద్వారా ధృవీకరణ పత్రాలు పొందిన వారు నెల రోజులలోపు అగ్రిమెంట్ చేయించుకోవాలి. అగ్రిమెంట్ పూర్తయిన నెలలో పు 30 శాతం వాయిదాను చెల్లించాల్సి ఉంది.ఆరు నెలలలోపు 30 శాతం నగదును ఏడాదిలోగా మరో 30 శాతం వాయిదాను నగదు రూపంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. మొదటి నెల్లోనే మొత్తం సొమ్ము చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ ఇవ్వడంతో పాటు ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యత కల్పిస్తామని కమిషనర్ తెలిపారు. సీఆర్‌డీఏ ఏర్పాటు చేస్తున్న లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి భవిష్యత్తులో చక్కటి ప్రయోజనాలు కల్పిస్తున్నారు. ఈ టౌన్‌షిప్‌లో ఎంఐజీ లేఅవుట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ ఏడాది జనవరి 11న ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా ఆమో దించిన ఈ లేఅవుట్‌కు ఏపీ రేరా (రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ) రిజి స్ట్రేషన్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు వివేక్ యాదవ్ చెప్పారు. లేఅవుట్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఆర్‌డీఏ ప్రత్యేక ప్రణాళిక రూపొందిం చిందని తెలిపారు. లేఅవుట్ల పరిధిలో 60, 80 అడుగుల అనుసంధాన రహదార్ల తో పాటు 40 అడుగులతో అంతర్గత సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. వీటితో ప్నా ఫుట్‌పాత్, ఎస్టీపీ, వర్షపునీటి డ్రెయినేజి వ్యవస్థ, ఆహ్లాదాన్నిఅందించేందు కు అందమైన ఉద్యానవనాలు, పచ్చదనం, వీధి దీపాలు ఇతర'ల్పనపై దృష్టి సారించామన్నారు. భవిష్యత్తులో సీఆర్‌డీఏ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో జగనన్న టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుపుతోంది. ఇప్పటి వరకు ఆరు ని యోజకవర్గాల పరిధిలో సంబంధిత జిల్లా కలెక్టర్లు ప్రతిపాదనలు పంపారని వాటిని రాష్ట్ర స్థాయి కమిటీకి నివేదించామని కమిషనర్ వివరించారు.

## రాజుపాలెం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపాలన రాజుపాలెం : మండలంలో విలేఖర్ల నూతన కార్యవర్గాన్ని మంగళవారం నూతనంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా కూరపాటి నరసింహారావు (దాస్), అధ్యక్షులుగా వసంతపు తిరుపతిరావు, ఉపాధ్యక్షులుగా బోడపాటి రాఘవులు, సెక్రటరీ నంబూరి సైదారావు, జనరల్ సెక్రటరీ మామిడి మహేష్, కోశాధికారి పాశం నాగార్జునరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా బొందలపాటి ప్రేమ్ దాస్, దంతాల ముసలయ్య, సభ్యులుగా చెరుకూరి సూర్యం, భూక్యా ఆంజనేయులు నాయక్, భూక్యా వెంకటేశ్వర్లు నాయక్, పాములు నాగు, దంతాల సాంబశివరావు.

## మరొకసారి దాన గుణం చాటుకున్న గుమ్మిలేరు సర్పంచ్ గుణం రాంబాబు



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి): గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ పోషణ అందించించాలనే సదుదేశంతో ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లో జగనన్న సంపూర్ణ పోషణ పథకం ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా వంటా వడ్డింపు కార్యక్రమం చేపట్టి పోషణతో కూడిన భోజనం సెంటర్లోనే పెట్టె ఏర్పాటు చేశారు. అయితే గర్భిణీలు, బాలింతలు భోజనం చేసేందుకు కుర్చీలు లేకపోవడంతో ఇబ్బందులను గుర్తించి గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు 12 కుర్చీలు, రెండు టేబుళ్లు అందజేసారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు సులోచనా, కృష్ణవేణి ,సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## దేవరంపాడు గ్రామం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక



ప్రజాపాలన రాజుపాలెం: రాజుపాలెం మండలం దేవరం పాడు గ్రామంలోని ఎస్ సి కాలనీలో ఉన్న మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో 2022-23, నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయిన సందర్భంగా జగనన్న విద్యా కానుకలను విద్యార్థులకు పంపిణీ చేసిన దేవరంపాడు గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి దీనమ్మ కోటేశ్వరరావు. ప్రదానోపాధ్యాయులు ఆర్. వెంకట్రావు, సహోపద్యాయుడు గాజుల కిరణ్ కుమార్.

## అజ్మీర ప్రసాద్ నాయక్,ధారావత్ దుర్గరావుకు అభినందనలు తెలిపిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామ జూలై 6 ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన అజ్మీర ప్రసాద్ నాయక్, కార్యదర్శి ధారావత్ దుర్గారావులు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌ మ్య ని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా క లవడం జరిగినది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో తెదేపా నేతలు పాల్గొన్నారు.

## రైతుసేవే పరమావధిగా పనిచేయాలి



భీమవరం, జూలై 6 (ప్రజాపాలన ప్రతినిధి) :వ్యవసాయాధికారులు రైతుసేవే పరమావధిగా భావించి రైతులకు మేలుజరిగే విధంగా కృషిచేయాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం వ్యవసాయ శాఖ ఏడిఏగా పనిచేసిన ఉపారాజకుమారి భీమడోలుకు బదిలీపై వెళ్లిన కారణంగా భీమవరం ఇన్ఛార్జి ఏడిఏగా పాలకోడేరు మండల ఏవోగా పనిచేస్తున్న నారాయణరావు నియమితులయ్యారు. బుధవారం వీరు స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ భీమవరం వ్యవసాయశాఖ ఏడిఏగా ఉపారాజకుమారి రైతులకు మంచి సేవలు అందించారని ప్రస్తుతం ఆమె స్థానంలో ఇన్ఛార్జి ఏడిఏగా వచ్చిన నారాయణరావు రైతులపట్ల చిత్తశుద్ధితో, బాధ్యతతో విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు మెరుగుపరచాలి

**జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి..**



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి): కొత్తపేట నియోజకవర్గంలో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి, ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు ఎనిమిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తున్నాయని. పేదలకు ఆసరాగా ఉండే ఈ ఆసుపత్రులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి అన్నారు. ముఖ్యంగా కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది కొరత ఎదుర్కొంటుందన్నారు. ఈ ఆసుపత్రిలో మరుగునీరుతో అపారిశుధ్యం తాండవిస్తోంది. రోగులకు పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉండటం లేదని. ఆసుపత్రి జనరేటర్ మొదలుకొని చిన్నపాటి విద్యుత్ మరమ్మత్తులు కూడా సకాలంలో నోచుకోవట్లేదని ఆయన ఆరోపించారు. ఇక ఆలమూరు ప్రభుత్వాసుపత్రిలోనూ పలు సమస్యలు ఉన్నాయని. ప్రభుత్వ ఆసుపత్రులకు ఎమ్మెల్యే ఛైర్మన్ గా సభ్యులతో కమిటీలు నియామకం చేసిన వారు సమస్యల పట్ల స్పందించడం లేదని వ్యాఖ్యానించారు. కేవలం అప్పుడప్పుడు సమావేశాలు పేరుతో ఆసుపత్రులు కలయ తిరుగుతూ హామీలు ఇవ్వడం తప్ప చేతల్లో చూపడం లేదన్నారు. పీహెచ్సీలలో కూడా సౌకర్యాలు పట్ల ఈ ప్రభుత్వం గానీ అధికారులు గానీ దృష్టిపెడుతున్న దాఖలాలు లేవు.కొత్తపేట నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస వసతులను మెరుగుపరిచి రోగులకు వైద్య సదుపాయాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ కోరుతోందని ముత్యాల బాబ్జి తెలిపారు.

## వైకాపా ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి



సత్తెనపల్లి: ప్రజాపాలన :అట్టడుగు వర్గాలలో జన్మించి భారతదేశం ఉపప్రధానిగా ఎదిగిన బాబు జగ్జీవన్ రామ్ సేవలు స్ఫూర్తివంతమని, ఆయన జాతి దార్శనికుడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన జగజ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు . ముందుగా బాబూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చల్లంచర్ల మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, అనేక మంత్రిత్వ శాఖలను సమర్ధవంతంగా నిర్వహించిన నేతగా, సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్ గా దేశానికి అందించిన సేవలు స్ఫూర్తివంతమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోటేశ్వరరావు నాయక్,కౌన్సిలర్ అచ్యుత శివ ప్రసాద్,పెండెం బాబురావు,వెలుగురి శరత్, ఛుక్కా మోషే, రేపూడి రవితేజ, సెగ్గెం వెంకటేస్వరరావు, సధనం హరి,జూపల్లి పౌల్, గడ్డం వెంకటేశ్వర్లు, వళ్ళెం నరసింహా రావు,తుమ్మల వెంకటేశ్వర్లు,పెద్దింటి వెంకటేశ్వర్లు,మల్లికార్జున రెడ్డి,సిరిగిరి వెంకట్రావు, మనోహర్,సహారా మౌలాలి,ఉల్లంగుల ప్రసాద్,షేక్ ఖాజా, గురజాల శ్రీనుతదితరులు పాల్గొన్నారు

## బాబు జగజ్జివన్ రామ్‌కి ఘన నివాళి అర్పించిన డాక్టర్ కోడెల శివరాం



నత్తైనవల్లి ప్రజాపాలన : దళిత ముద్దు, బిడ్డ,విద్యావంతులు సంఘు సంస్కర్త ,సమతా వాధి,ప్రజా నాయికుడు, బడుగు బలహీన వగ్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జివన్ రామ్ వర్ధంతి సందర్భంగా 16 వ వార్డులో బాబు జగ్జివన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన డాక్టర్ కోడెల శివరాం గారు అనంతరం యన్,టి,ఆర్ భవన్ లో బాబు జగ్జివాన్ రామ్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వరరావు, 16 వ వార్డు కౌన్సిలర్ కంభంపాటి అబ్రహం, బండారు నాగరాజు, రాంబో బుడే, కొల్లు రామ మల్లేశ్వరరావు, పోతుగంటి నరసింహారావు, నలజాల కృష్ణ ప్రసాద్, పసుపులేటి లింగేశ్వరరావు, మల్లాల నరసయ్య, శిఖ కొండలు, షేక్ ముస్తఫా, స్టార్ సుబానీ, టి,హనుమంతరావు, %ఎ%, వెంకటేశ్వర్లు, షేక్ నాగులు, పురుషోత్తం నాయక్, షేక్ లాలూ, నల్లూరి కిరణ్, కంభంపాటి మరియ దాసు, కోట చైతన్య, అర్లగడ్డ రమేష్, చింతపల్లి రామయ్య, నల్లూరి ప్రభుదాసు, కంభంపాటి దానియేలు, నల్లూరి రవి, జిర్ర అయ్యన్న, బండారు రవి, గోవిందు, పసుమర్తి బాబు, ఆర్లగడ్డ ఏబు, నల్లూరి శ్రీను, చిలుక కోటి, షేక్ నిజాం, సయ్యద్ సందాని, తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



విజయవాడ జూలై 6 ప్రజా పాలన ప్రతినిధి: నగరం లోగాంధీ నగర్ నందు శ్రీ సర్ విజ్జి (విజయ్ కుమార్ రాయ్) స్విమ్మింగ్ పూల్ కోటి 66 లక్షల వ్యయంతో పునరాభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను,సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు,నగర మేయర్ రాయన భాగ్య లక్ష్మి ,డిప్యూటీ మేయర్లు,కార్పొరేటర్లు,తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడు తూ స్విమ్మింగ్ అనేది ఆరోగ్య రిత్యా చాలా మంచి వ్యాయామం వంటిది అని, స్విమ్మింగ్ చేయడం వల్ల అధిక బరువు తగ్గించుకోవడం,బాడీ ఫీట్ నెస్ వంటి అనేక ఉపయోగాలు ఉన్నాయని,అదేవిధంగా ప్రతి మానవుడు తన మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడా నికి వాకింగ్ మరియు స్విమ్మింగ్ ఎంతగానో ఉప యోగపడతాయని,ఆంధ్రప్రదేశ్ లోనే విజయవాడ చాలా పెద్ద నగరం అని,అలాంటి విజయవాడ నగర మధ్య లోనే ఈ స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని,ముఖ్యమంత్రి వై.యస్ జగన్మో హన్ రెడ్డి ప్రజల ఆరోగ్య విషయలను దృష్టిలో పె ట్టు కొని ప్రభుత్వ ఆసుపత్రిలు, పార్కులు,స్విమ్మింగ్ పూ ల్స్,వాకింగ్ ట్రాక్లు,ఇలా అన్నిటికీ నిధులు మంజూరు చేస్తున్నారు అని,అంతేకుండా వాటికి ప్రత్యేక అధికా రులను కూడా నియమించడం చాలా గొప్ప విష య మని తెలియజేశారు.

## కారంపూడి తహసీల్దార్‌గా జి.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ





కారంపూడి, జులై06, ప్రజాపాలన ప్రతినిధి :మండల తహసీల్దార్ గా జి. శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించరు. ఈయన నిజాంపట్నం తహసీల్దార్ గా పనిచేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా కారంపూడి వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన జె. ప్రసాదరావు కాకుమాను మండల తహసీల్దార్ గా బదిలీ అయ్యారు. శ్రీనివాస్ గతంలో డిప్యూటేషన్ పై కారంపూడి తహసీల్దార్ గా కొంతకాలం పనిచేశారు. నూతన జిల్లా ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం అప్పట్లో డిప్యూటేషన్ లను రద్దు చేయటంతో అయన యదస్థానానికి వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన నూతన తహసీల్దార్ జి. శ్రీనివాస్ ను కార్యాలయ సిబ్బంది, మండలంలోని అన్ని గ్రామాల వీఆర్ఓ లు, రాజకీయ నాయకులు ఆయనని మర్యాదపూర్వకంగా కలుసుకొని దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

## వైసిపి రాష్ట్రస్థాయి ప్లినరీ పై సన్నాహక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జూలై 6ప్రజాపాలన ప్రతినిధి:ఈనెల 8, 9 తేదీల్లో మంగళగిరి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా జరగనున్న రాష్ట్ర స్థాయి ప్లీనరీ విజయవం తం చేయాలని స్థానిక పార్టీ కార్యాలయంలో సన్నాహ క సమావేశం మొండితోక అరుణ్ కుమార్ నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతుల సంక్షేమం కోసం - అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథ కాలు కార్యక్రమాలు అమలు చేస్తూ పాటుపడు తు న్నది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రానున్న ఎన్ని కలలో జగన్మోహన్రెడ్డి విజయం తథ్యమని ఆయన జోస్యం చెప్పారుఈసమావేశంలో నందిగామ నగర పంచాయతీ ఇన్చార్జ్ చైర్మన్ ,పట్టణ కన్వీనర్ , కౌన్సిల్ మరియు కోఆప్షన్ సభ్యులు , వార్డు ఇంచార్జ్ లు , వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 07, జులై 2022

## కాకతీయ వారసుడొస్తున్నాడు!

చారిత్రక వరంగల్ నగరంలో జూలై 7వ తేదీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే కాకతీయ వైభవ వారోత్సవాలలో ప్రత్యేక అతిథిగా పాల్గొనడానికి ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని జగదల్పూరులో కాకతీయుల వారసులుగా భావిస్తున్న కమల్ చంద్ర భంజ్ దేవ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది. కాకతీయుల సామ్రాజ్యం అంతమైన దాదాపు 800 సంవత్సరాల అనంతరం కాకతీయుల వారసులు ఓరుగల్లు గడ్డపై ఒక చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని అడుగుపెడుతుండడంతో ఒక ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది.వరంగల్లుకు వస్తున్న ఈ కాకతీయుల వారసుడు కమల్ చంద్ర భంజ్ దేవ్ ఎవరు? వీరి సామ్రాజ్యం ఎక్కడ ఉంది? కాకతీయులకు ఈ భంజ్ దేవ్ వంశస్తులకు సంబంధం ఏమిటి? వీరు ఇన్నేళ్ల తర్వాత కాకతీయుల రాజధాని వరంగల్ గడ్డకు రావడంపై ఒక్క వరంగల్ మాత్రమే కాదు మొత్తం తెలంగాణా ప్రజల్లో ఆ మాటకొస్తే తెలుగు ప్రజలందరిలో ఆసక్తి నెలకొని ఉంది. వీరెవరూ, వీరి చరిత్ర ఏమిటీ, ప్రతాపరుద్రుడితోనే కాకతీయ రాజ్యం అంతం కాలేదా ? కాకతీయులకు నిజంగానే భంజ్ దేవ్ వంశస్థులు వారసులా అనే వివరాలు తెలుసుకుందాం.దక్షిణాపథాన్ని దాదాపు రెండు శతాబ్దాలకు పైగా పాలించిన కాకతీయ సామ్రాజ్యంలో ప్రతాపరుద్రుడు చివరి రాజు. 1290 నుండి 1323 వరకు పాలించిన ప్రతాపరుద్రుడు ఢిల్లీ తుగ్లకుల దాడిలో ఓటమిపాలయ్యారు. గయాసొద్దీన్ తుగ్లక్ కుమారుడైన ఉలుఘ్ ఖాన్ చేతిలో ఓటమి చెందిన ప్రతాపరుద్రుడిని, తమ్ముడు అన్నమదేవుడిని, ఆయన మంత్రి గన్నమనాయకుడిని బందీలుగా చేసుకొని ఉలుఘ్ ఖాన్ ఢిల్లీ బయలుదేరాడు. ఓటమి అవమానాన్ని తట్టుకోలేక ప్రతాపరుద్రుడు ఉధృతంగా ప్రవహిస్తున్న యమునా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడనేది ఒక కథనం. వీరి వెంట ఉన్న ప్రతాపరుద్రుడి తమ్ముడైన అన్నమదేవుడు మార్గమధ్యంలో తప్పించుకొని దండకారణ్య ప్రాంతానికి పారిపోయాడట. అలా వెళ్ళిన అన్నమదేవుడు బస్తర్‌లో రాజ్యాన్ని స్థాపించేందుకు స్థానిక గిరిజనులను సమీకరించాడు. అన్నమదేవుడు సైన్యాన్ని సమకూర్చుకుని ఒకదాని తర్వాత మరొకటి రాజ్యాలను జయిస్తూ వచ్చాడు.అన్నమదేవుడు శంఖినిడంఖిని నది ఒడ్డున దంతేశ్వరీదేవి పేరుతో గొప్ప ఆలయాన్ని నిర్మించాడు. మరోరకంగా కూడా ఈ ప్రాంతాన్ని మహిమాన్వితంగా భావిస్తారు. దక్ష యజ్ఞంలో పార్వతీదేవి మనస్తాపం చెంది యోగాగ్నిలో చనిపోవడం జరిగిందని చెప్పే పురాణకథ ఇక్కడే జరిగిందని భావిస్తారు. పార్వతి సతి నిర్వహించిన సమయంలో ఆమె పన్ను ఇక్కడ పడిందని అందుకే ఈ దేవి దంతేశ్వరి అని, ఈ ప్రాంతాన్ని దంతెవాడ అని పిలుస్తారట. వరంగల్‌లో కాకతీయులకు కాకతిదేవి ఎలా కులదేవతో, బస్తర్‌లోని అన్నమదేవుని వంశస్థులైన కాకతీయులకు దంతేశ్వరీదేవి ఆ విధంగా కులదేవతగా పూజలందుకుంటున్నది.దట్టమైన అటవీ ప్రాంతమైన బస్తర్ ప్రాంతాన్ని దండకారణ్యంగా పిలుస్తారు. త్రేతాయుగంలో కోసల రాజ్యంలో భాగంగా ఉండేది. క్రీస్తుపూర్వం 450 ప్రాంతంలో బస్తర్ రాజ్యాన్ని నలవంశరాజు భావదత్తుడు పాలించేవాడు. క్రీ.పూ. 440–460 మధ్యకాలంలో వాకాటక వంశరాజైన నరేంద్ర సేనునిపై భావదత్తుడు దండెత్తినాడని చెప్పే చారిత్రక ఆధారాలు ఉన్నాయి.బస్తర్‌లో కాకతీయ వంశస్తుల పాలన విషయానికి వస్తే- 1223లో దండకారణ్యానికి వచ్చి రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్న అన్నమదేవుని తర్వాత క్రీ.శ.1369 నుండి క్రీ.శ.1410 వరకు హమీరదేవుడు క్రీ.శ.1410 నుండి క్రీ.శ.1468 వరకు బైటాయ్ దేవుడు, క్రీ.శ. 1468 నుండి క్రీ.శ. 1534 వరకు పురుషోత్తమదేవుడు, క్రీ.శ. 1602 నుండి 1625 వరకు ప్రతాపరాజాదేవ్, క్రీ.శ.1680 నుండి క్రీ.శ. 1709 వరకు దిక్పాలదేవ్, క్రీ.శ.1709 నుండి రాజపాలదేవ్ పాలించారు. రాజపాలదేవ్‌కు ఇద్దరు భార్యలు. భాఘేలా వంశానికి చెందిన మొదటి భార్యకు డకిన్‌సింగ్ అనే కుమారుడు, చందేలా వంశానికి చెందిన రెండవ భార్యకు దళపతిదేవ్, ప్రతాప్‌లనే ఇద్దరు కుమారులు కలిగారు. క్రీ.శ. 1721లో రాజపాలదేవ్ మరణించాక పెద్ద భార్య తన సోదరుడిని రాజుగా ప్రకటించింది. దళపతిదేవ్ తప్పించుకుని పొరుగు రాజ్యమైన జైపూరులో పదేళ్ళు ఉండి తిరిగి 1731లో సింహాసనాన్ని అదిష్ఠిస్తాడు. మొదట బస్తరులో వీరి రాజసౌధం ఉండేది. ఆ తరువాత వీరి రాజధాని జగదల్‌పూర్‌కు మారింది. 15వ శతాబ్ధిలో కాంకర్ కేంద్రంగా ఒకటి, జగదల్‌పూర్ కేంద్రంగా మరొకటి బస్తర్ రాజ్యం రెండు కేంద్రాలలో విడిగా ఉండేది. 18వ శతాబ్దిలో మరాఠా సామ్రాజ్యం ప్రాబల్యంలోకి వచ్చేవరకు వీరి రాజ్యం స్వతంత్రంగానే ఉండింది. 1861లో కొత్తంగా ఏర్పాటైన బీరార్ సెంట్రల్ ప్రావిన్సులో భాగమైంది. 1863లో 3 వేల పేష్కస్ చెల్లించే ఒప్పందంపై కోటపాడ్ ప్రాంతం జైపూర్ రాజ్యానికి ఇచ్చివేయబడింది, దీంతో క్రమంగా బస్తర్ ప్రాబల్యం తగ్గిపోయింది.1929 నుండి 1966 సంవత్సరం వరకు పాలించిన ప్రవీర్ చంద్ర భంజ్ దేవ్ అనంతరం బస్తర్ భారత్యూనియన్‌లో విలీనమైంది. ప్రవీర్ చంద్ర భంజ్ దేవ్ అంటే గిరిజనులు ఎంతో అభిమానించేవారు. ప్రవీర్‌ను ఆదివాసీల నడిచే దేవుడిగా భావించేవారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ ఉద్యమానికి నాయకత్వం వహించడంతో, 1966 మార్చి 25న పోలీసులు అతన్ని అతని రాజభవనంలోనే ఎన్‌కౌంటరు పేరిట దారుణంగా కాల్చి చంపేశారు. అతనితోపాటు రాజసేవకులు, గిరిజనులు అనేకమంది హత్యచేయబడ్డారు. రాజుతో సహా 11 మంది మరణించగా, 20 మంది గాయపడ్డారని అధికారికంగా ప్రకటించారు. 61 రౌండ్ల కాల్పులు జరిపారు. ప్రవీర్ చంద్ర తర్వాత, విజయ చంద్ర బాంజ్ దేవ్ 1970 వరకు, భరత్ చంద్ర భంజ్ దేవ్ 1996 వరకు రాజులుగా ఉండగా, ప్రస్తుత కమల్ చంద్ర భంజ్ దేవ్ 1996 ఏప్రిల్ నుండి రాజుగా వ్యవహరిస్తున్నారు.బస్తర్ పాలకులలో ప్రఫుల్ల కుమార్ దేవ్ తర్వాత వచ్చిన పాలకులకు భంజ్ దేవ్ అనేది వచ్చింది. 1891 – 1921 వరకు పాలించిన ప్రతాప రుద్ర దేవ్ (రుద్ర ప్రతాప దేవ్)కు మగ సంతానం లేదు. తన కుమార్తె ప్రఫుల్ల కుమారా దేవిని ఒరిస్సాలోని మయూర్ భంజ్ రాజైన ప్రఫుల్ చంద్ర భంజ్‌కు ఇచ్చి వివాహం చేశారు. అప్పటినుండి ఇక్కడి రాజులకు భంజ్ అనేది వచ్చింది. ఇప్పటికీ ఈ ప్రాంతంలో జరిగే దసరా వేడుకలు కాకతీయుల కనుసన్నలలోనే జరుగుతాయి. ఈ ప్రాంతంలోని అనేక మంది గిరిజనులు కాకతీయుల వంశస్థులకు ప్రత్యేక గౌరవం ఇస్తారు. దంతేశ్వరిదేవితో పాటు ఆమె సోదరి మవోళి దేవతను కూడా ఆరాధిస్తారు. దసరా సమయంలో రావణ వేడుకలను అత్యంతవైభవంగా రాజరికపు సాంప్రదాయంలో జరుపుతారు. మన దగ్గర దేవుడు అనే వాచకం అక్కడ దేవ్‌గా మారింది. దంతేవాడలో ఇప్పటికీ రాజఠీవితో ఉట్టిపడే రాజసౌధం ఉంది. ఈ రాజసౌధంలో కమల్ చంద్ర బాంజ్ దేవ్, రాజమాత కృష్ణ కుమారీ దేవి, గాయత్రి దేవిలు నివాసం ఉంటున్నారు.కాకతీయుల వారసుడిగా ఉన్న కమల్ చంద్ర భంజ్ దేవ్ 1984లో జన్మించారు. బ్రిటన్‌లో కాన్వెంటరీ యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ బిజినెస్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, అనంతరం పొలిటికల్ సైన్సులో పీజీ చేశారు. ప్రస్తుతం ప్రవీర్ సేన అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజాసేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. బస్తర్ కేంద్రంగా ఉన్న సర్వ్ సమాజ్‌కు అధ్యక్షుడిగా ఉన్నారు. యువకుడిగా, ఆధునిక భావాలు ఉన్న కాకతీయుల వారసుడిగా కమల్ చంద్ర వరంగల్, హైదరాబాదుల్లో పర్యటనకు వస్తున్నందున ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికేందుకు సన్నద్ధం అవుతున్నారు.

# సర్వజనుల సామరస్యం అవసరం

భారతదేశం నేడు అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. భారతీయ సమాజం పురోగతి సాధించాలంటే ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం, తీవ్రమైన ఆర్థిక అసమానతలు, పేదరికం లాంటి సమస్యల పరిష్కారం కోసం తక్షణం శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది. మతపరంగా ప్రజలను సంఘటితం చేయడం ద్వారా... నిజ జీవిత సమస్యల నుండి ప్రజల దృష్టి మళ్ళించటానికి ఉద్దేశపూర్వక ప్రయత్నం జరుగుతోంది. ఈ సమస్యల పరిష్కారానికి ప్రజల మధ్య ఐక్యత అవసరం.గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న పరిణామాలు జాతీయ సమైక్యతకు తీవ్ర ప్రమాదాన్ని కలిగించే విధంగా ఉంటున్నాయి. ఈ పరిస్థితులు, పరిణామాలు, నయా ఉదారవాదం అమలు చేస్తున్న ప్రమాదకరమైన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న వర్గ పోరాటాలను, ప్రతిఘటనను, బలహీనపరిచే విధంగా తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. అందువల్ల, వర్గ పోరాటాలను నిర్మించడానికి, బలోపేతం చేయడానికి మతపరమైన అంశాల ఆధారంగా సమాజాన్ని సంఘటితం చేసే అన్ని ప్రయత్నాలను తిప్పికొట్టే విధంగా, ఓడించే విధంగా కార్మికవర్గం ప్రయత్నించాలి. భారతదేశంలో రోజురోజుకూ మతపరమైన ఏకీకరణ తీవ్రమవుతోంది. భారతదేశంలోని మైనారిటీలపై ప్రత్యేకించి ముస్లిం సమాజంపై ద్వేషపూరిత వాతావరణాన్ని వెదజల్లుతున్నారు. పాలక పక్షానికి లేదా అధికారంలో ఉన్న పార్టీ ప్రభుత్వానికి విధేయతతో ఉన్న మత పెద్దలు భారతదేశం లోని ముస్లిం మైనారిటీలను దూరంగా పెట్టాలని, వారిని నిర్మూలించాలని బహిరంగంగానే పిలుపునిస్తున్నారు. ఇటువంటి ఆందోళనకర పరిణామాల నేపథ్యంలో మత స్వేచ్ఛకు సంబంధించి భారత దేశాన్ని ఒక 'ఆందోళన చెందదగిన దేశంగా' అమెరికా పేర్కొన్నది. మహమ్మద్ ప్రవక్తపై ఇప్పుడు సస్పెండ్ చేయబడిన బిజెపి జాతీయ అధికార ప్రతినిధి చేసిన కొన్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యల కారణంగా ఇటీవల ప్రభుత్వం అంతర్జాతీయంగా తీవ్రమైన ఆగ్రహాన్ని, ఎదురుదెబ్బను చవిచూడాల్సి వచ్చింది. ఈ తీవ్రత ఎంతగా ఉందంటే, అధికార పార్టీ తన స్వంత 'ప్రతినిధి'ని అంత ప్రాధాన్యం లేని వ్యక్తిగా ముద్ర వేయడం ద్వారా ఆమెను తిరస్కరించవలసి వచ్చింది. దురదృష్టవశాత్తూ నేడు ఆ ప్రాధాన్యం లేని వ్యక్తి చెప్పిన అంశాలే ప్రధాన సమస్యగా మారాయి. మైనారిటీల హక్కులను ప్రభుత్వం కాలరాస్తున్నట్లు కనిపిస్తోంది. పాలస్తీనియన్ల డొమిసైడ్ (ఇళ్లను ధ్వంసం చేయడం) లాంటి ఇజ్రాయిల్ విధానం లాగా బిజెపి పాలిత రాష్ట్రాల్లోని మైనారిటీ కమ్యూనిటీకి చెందిన నిరసనకారులను త్వరితగతిన అణగ తొక్కటానికి, శిక్షించటానికి 'బుల్డోజర్' ఒక కొత్త సాధనంగా ఉద్భవించింది. పోలీసు,




ప్రాసిక్యూటర్, న్యాయమూర్తి...ఇలా అందరి పాత్రలూ కార్యనిర్వాహకుడే పోషిస్తాడు. కార్యనిర్వాహకుడు కోరుకున్నదే చట్టం. చట్టం ద్వారా నిర్దేశించబడిన ప్రక్రియ (డ్యూ ప్రాసెస్) అనే విధానాన్ని గాలికి వదిలేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రాజ్యాంగ నిపుణులు భారతీయ విధానం అమెరికా విధానం కంటే కూడా విస్తృతంగా ఉందని ప్రశంసించారు. ఎందుకంటే కార్యనిర్వాహక, శాసన వ్యవస్థ యొక్క అన్యాయమైన చర్యలకు వ్యతిరేకంగా, భారత రాజ్యాంగం పౌరునికి ఉన్న జీవించే హక్కు, స్వేచ్ఛ, ఆస్తి హక్కులను పరిరక్షిస్తుంది. ఈరోజు ఆ పరిస్థితి తలకిందులు అవుతోంది. మైనారిటీ వర్గాలకు చెందిన భారతీయ పౌరులను, "ఈ దేశ పౌరులు కానివారుగా" చూసే స్థాయికి పరిస్థితి దిగజారుతున్నది. పాలనలో మత విశ్వాసం, మత నమ్మకం అనే ముఖ్య అంశాల ఆధారంగా ఏర్పరుచుకున్న నాగరికత కలిగిన దేశంగా భారతదేశాన్ని చిత్రీకరించడానికి ఈ రోజు ఒక వికృత ప్రయత్నం జరుగుతోంది. ఇది రాజ్యాంగ నైతికతకు అత్యున్నత ప్రాముఖ్యతనిచ్చే దేశ పాలనకు, ఆధునిక దేశ భావనకు వ్యతిరేకం. ఈ నాగరికతను స్వచ్ఛమైన హిందూ సంస్కృతికి సంబంధించిన కథగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాబట్టి గత వైభవాన్ని పునరుద్ధరించడానికి భారతదేశం తప్పనిసరిగా కృషి చేయాలి. మున్షీ ప్రేమ్‌చంద్ తన అద్భుతమైన వ్యాసం 'సాంప్రదాయకత – సంస్కృతి'లో భారతీయ సంస్కృతి గురించి చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రస్తుత కాలానికి చాలా సందర్భోచితంగా ఉన్న ఈ రచన లోని ప్రారంభ పేరాను పేర్కొంటున్నాను. "మతవాదం ఎప్పుడూ సంస్కృతిని సాకుగా చూపుతుంది. పులి చర్మాన్ని ధరించి అడవి లోని జంతువులపై పెత్తనం చెలాయించే గాడిద లాగా దాని నిజ రూపంలో బయటపడటం సిగ్గుచేటనిపిస్తుంది. హిందువు తీర్పు రోజు వరకు తన సంస్కృతి సురక్షితంగా ఉండాలని కోరుకుంటాడు. అలానే ముస్లిం కూడా తన సంస్కృతిని భద్రంగా ఉంచుకోవాలని కోరుకుంటాడు. ఇద్దరూ తమ తమ సంస్కృతులను ఇప్పటి వరకు మరొకరు తాకరానిదిగా భావించారు. ఇప్పుడు ఎక్కడా హిందూ సంస్కృతి లేదు, ముస్లిం సంస్కృతి లేదు, మరే సంస్కృతి లేదు అన్న విషయం వారు మరిచిపోయారు. నేడు ప్రపంచంలో ఒకే ఒక సంస్కృతి ఉంది, అది ఆర్థిక సంస్కృతి. కానీ నేటికీ హిందువులు, ముస్లింలు సంస్కృతికి మతంతో సంబంధం లేనప్పటికీ సంస్కృతిని గూర్చి వాదిస్తూనే ఉన్నారు. ఆర్య సంస్కృతి, పర్షియన్ సంస్కృతి, అరబ్ సంస్కృతి ఉంది. కానీ క్రిస్టియన్ సంస్కృతి, ముస్లిం లేదా హిందూసంస్కృతి అని ఏమీ లేదు." భారతదేశం యొక్క సంస్కృతి వేలాది సంవత్సరాలుగా వివిధ ఆలోచనలు, జీవన విధానాలను సమ్మిళితం చేస్తూ అభివృద్ధి చెందింది. నిజానికి రఘుపతి సహారు (కలం పేరు ఫిరాక్ గోరఖ్పురి) భారతదేశ నిర్మాణం గురించి రెండు పంక్తులలో అందంగా వర్ణించాడు... హిందూస్థాన్ గడ్డపై, ప్రపంచం నలుమూలల నుండి యాత్రికులు, ఓ ఫిరాక్ వచ్చి స్థిరపడ్డారు. హిందుస్థాన్‌ను నిర్మించారు. కాబట్టి ఈ సంస్కృతి, భాషలు, బహుళ మతాల గుర్తింపు భారతదేశ ఐక్యతను సుస్థిరం చేయడమే కాకుండా, ఆ సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచం మొత్తం అసూయపడేలా చేసింది. భారతదేశ సంగీతం, కళ, వాస్తుశిల్పం యొక్క గొప్పదనం దాని సాంస్కృతిక సమకాలీనత కారణంగా వచ్చింది. పండిట్ రవిశంకర్ లేదా పండిట్ భీంసేన్ జోషి గొప్పతనాన్ని మనం గుర్తు చేసుకుంటున్నప్పుడు, ఉస్తాద్ అల్లావుద్దీన్ ఖాన్ లేదా ఉస్తాద్ ఖాన్ అబ్దుల్ కరీం ఖాన్ మార్గదర్శకత్వం, వారి మార్గదర్శకత్వంలో అందించిన సహకారాన్ని మనం మరచిపోలేం. గురునానక్ బోధనలు, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ షెహనారు, అమీర్ ఖుస్రో, కబీర్ కవిత్వం, మీరా బాయి వంటి వారి భక్తి గీతాలు భారతదేశ సమయోచిత, సజీవ సంస్కృతికి సాక్ష్యంగా నిలుస్తాయి. భారతీయ సంస్కృతి ఎప్పుడూ వీటికి అతీతం కాదు. ఇది ఎల్లప్పుడూ కలుపుకొని ఉంటుంది. గొప్ప సమకాలీకరణ ఉద్భవించడానికి అనుకూలమైనది. నేడు ఈ ఘనమైన సంస్కృతి...భారతీయ సమాజాన్ని ఒకే జాతిగా మార్చే పేరుతో దాడికి గురవుతోంది. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ), హిజాబ్, లవ్ జిహాద్ మొదలైన వాటి రూపంలో మైనారిటీలపై జరుగుతున్న దాడులు, తమ రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ సమాజాన్ని ఏకీకృతం చేసే ప్రయత్నంలో భాగమే. బహుళ జాతి దేశాన్ని ఏకతాటిపై నిలిపేందుకు మతం సరిపోదని స్వాతంత్ర్య ఉద్యమం కూడా సరిగ్గానే గ్రహించింది. ప్రతి మతాన్ని దేశ భవిష్యత్తులో భాగస్వామ్యం చేస్తేనే భారతదేశం లాంటి పెద్ద దేశం, వైవిధ్య భరిత దేశం, ఒక దేశంగా కలిసి ఉండగలదని మన పూర్వీకులు వారి అవగాహనలో ఖచ్చితంగానే ఉన్నారు. శాంతి, స్థిరత్వానికి సంబంధించి, ఎన్ని ఒత్తిళ్ళు ఎదురైనా, 1947 నుండి భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా కొనసాగిందంటే లౌకికవాదం పట్ల మనకున్న నిబద్ధతే కారణమనేది వాస్తవం. చరిత్ర ఇప్పుడు కొత్త యుద్ధ భూమిగా మారింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు కలిసి పోరాడారని మనం గుర్తుంచుకోవాలి. 1857లో భారతదేశ మొదటి స్వాతంత్ర్య సమరానికి నానా సాహిబ్, బహదూర్ షా జఫర్, మౌల్వీ అహ్మద్ షా, తాంతియా తోపే, ఖాన్ బహదూర్ ఖాన్, రాణి లక్ష్మీబాయి, హజ్రత్ మహల్, అజీముల్లా ఖాన్, ఫిరోజ్ షా వంటి నాయకులు సంయుక్తంగా నాయకత్వం వహించారు. హిందువులు, ముస్లిములు కలిసి అత్యున్నత త్యాగం చేసిన సందర్భాలతో మన చరిత్ర నిండి ఉంది. అయోధ్య నేడు మతపరమైన ముఖ్య కేంద్రంగా మారినప్పటికీ, నాడు, 1857లో అయోధ్య లోని ప్రముఖ మౌల్వీ మౌలానా అమీర్ అలీ, సుప్రసిద్ధ హనుమాన్ ఆలయానికి చెందిన బాబా రామ్‌చరణ్ దాస్ కలిసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ ప్రతిఘటనను నిర్వహించడంలో నాయకత్వం వహించడం ఆసక్తికరంగా ఉంటుంది. ఆ కారణంగా వారిద్దరినీ పట్టుకుని ఒకేసారి అయోధ్య లోని ఫైజాబాద్ జైలులో ఉన్న కుబేర్ టీలా వద్ద చింత చెట్టుకు ఉరితీశారు. భారతదేశం నేడు అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. భారతీయ సమాజం పురోగతి చెందాలంటే ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం, తీవ్రమైన ఆర్థిక అసమానతలు, పేదరికం లాంటి సమస్యల పరిష్కారం కోసం తక్షణం శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది. మతపరంగా ప్రజలను సంఘటితం చేయడం ద్వారా... నిజ జీవిత సమస్యల నుండి ప్రజల దృష్టి మళ్ళించటానికి ఉద్దేశపూర్వక ప్రయత్నం జరుగుతోంది. ఈ సమస్యల పరిష్కారానికి ప్రజల మధ్య ఐక్యత అవసరం. ఒక వైపు భారతీయుల మధ్య ఐక్యతకు భంగం కలిగిస్తూ, మరో వైపు భారత దేశ సమగ్రతను కాపాడాలని దేశభక్తుడు ఎలా ఆలోచించగలడు? దేశ పురోగతిపై శ్రద్ధ పెట్టటం, దేశ పురోగతికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారానే విపత్తును ఖచ్చితంగా ఎదుర్కొనగలం. విభజన శక్తులను ఓడించి దేశ సమైక్యతను కాపాడేందుకు సన్నద్ధమైన కార్మికవర్గం ఈ సవాలును స్వీకరించాలి. కాబట్టి ఈ కష్ట సమయాల్లో సామాజిక సామరస్యం కోసం, సర్వజనుల సామరస్యం కోసం కృషి చేయడం, జాతి సమైక్యతను కాపాడటం కార్మికవర్గం బాధ్యత. కార్మికవర్గం ముందున్న ప్రధాన కర్తవ్యం.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

ముఖ్యమంత్రి కేసీఆర్ మార్చి 15న అసెంబ్లీ సాక్షిగా ఫీల్డ్ అసిస్టెంట్‌లను విధుల్లోకి తీసుకుంటామని ప్రకటన చేశారు. ఇది జరిగి వంద రోజులు దాటినా నేటికీ వారికి ఆర్డర్ కాపీ అందలేదు. ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించి మూడు సంవత్సరాలు కావస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 7500 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగం కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రకటన వచ్చిందని సంతోషపడాలో ఆర్డర్ కాపీ రాలేదని బాధపడాలో అర్థం కాని అయోమయ స్థితిలో వారు ఉన్నారు.ఉద్యోగం కోల్పోవడం వల్ల ఫీల్డ్ అసిస్టెంట్లు పడుతున్న కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో వలసలు నివారించేందుకు వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టంలో 14 సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వర్తించేవారు. వీరు క్షేత్రస్థాయిలో అనేక రాజకీయ వేధింపులతో పాటు, పని ఒత్తిడికి గురయ్యారు. ఉద్యోగ భద్రత, చాలీచాలని వేతనాలు, మరోపక్క తమ మనుగడకే ప్రమాదం కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 47, 79 జీఓలను వ్యతిరేకిస్తూ 2020 మార్చి 12న ఫీల్డ్ అసిస్టెంట్లు సమ్మె చేశారు. అయినా ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించలేదు. ఈ సమయంలోనే కరోనా వైరస్ మొదలయింది, మరోపక్క సమ్మె విరమిస్తే సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రకటన చేయడంతో సమ్మె విరమించి, వీరు విధుల్లోకి చేరారు. కాని రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ 2020 మార్చి 18న ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించింది. సమ్మె చేసి తప్పు చేశాం.. మమ్మల్ని విధుల్లోకి తీసుకోండి... భవిష్యత్తులో సమ్మె చేయం అని రాష్ట్ర ప్రభుత్వానికి సంజాయిషీ లేఖ ఇచ్చినా ప్రభుత్వం ఆ లేఖను తుంగలో తొక్కింది. దీనిపై ఫీల్డ్ అసిస్టెంట్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం డిసెంబర్ 2న ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించింది. అయినా ప్రభుత్వం హైకోర్టు తీర్పును బుట్టదాఖలు చేసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఖమ్మంలో జరిగిన పట్టభద్రుల ఎన్నికల ప్రచా రంలో ఒక మహిళా ఫీల్డ్ అసిస్టెంట్ నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కాళ్ల మీద పడ్డా ప్రభుత్వం కరుణించలేదు. నాగార్జునసాగర్, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని టిఆర్ఎస్ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు. అయినా వారి గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. 2022 ఫిబ్రవరి, మార్చి నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు కలెక్టరేట్ల ముందు ధర్నాలు, మండల, జిల్లా కేంద్రాల్లో నిరసన ర్యాలీలు, బిక్షాటనలు, రాస్తారోకోలు, ప్రజాప్రతినిధుల ఇళ్ల ముట్టడి వంటి పలు రకాల నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. 'చలో అసెంబ్లీ' వంటి మిలిటెంట్ పోరాటాలు చేశారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీల ఒత్తిడి పెరగడంతో మార్చి 15న ముఖ్యమంత్రి కేసీఆర్ ఫీల్డ్ అసిస్టెంట్లను ఈ రోజు నుంచి విధుల్లోకి తీసుకుంటున్నామని ప్రకటించారు. అలా ప్రకటించి కూడా వంద రోజులు దాటింది. అయినా నేటికీ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి అతీగతీ లేదు. ఇకనైనా ముఖ్యమంత్రి కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకుంటూ తక్షణమే ఆర్డర్ కాపీ ఇవ్వాలి.



# ఆంధ్రప్రదేశ్ భారతీయ మాజ్దూర్ సంఘ్ అనుబంధ సంఘాల బలోపేతం చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధం: ఎంపీ జి.వి.యల్. నరసింహారావు



వల్నాడు జిల్లా.జూలై.6.(ప్రజాపాలన ప్రతినిధి):పార్లమెంట్ సభ్యులు జి. వి. యల్ నరసింహ రావు పుట్టినరోజు సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశాము అని విద్యుత్ శాఖ లో భారతీయ మాజ్దూర్ సంఘ్ అనుబంధ యూనియన్ ఐన ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జి.445 రాష్ట్రఅధ్యక్షులు చౌటేవల్లి రాం గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా యమ్. పి తో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థ జెన్ కో ట్రాన్స్కో డిస్కమ్స్ ల లో కార్మిక సమస్యలు మరియూ గత ముప్పై సంవత్సరాలుగా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు కార్మిక శాఖ నిర్వహిచకుండా ఐ.యన్ టి. యూ సి,తెలుగునాడు, వై యస్. ఆర్, 1535 జెన్ కో తదితర రాజకీయ పార్టీల అనుబంధ సంఘాల కు వారికి మరియు వైస్సార్ పార్టీ కి రాష్ట్రంలో రెండు యూనియన్ లు అనుబంధం అని చెప్పుకొంటూనే గుర్తింపు తెచ్చుకోవడం జరుగుతుంది అని యమ్. పి గారికి వివరించారు. ఈ సందర్భంగా యమ్. పి గారు మాట్లాడుతూ అన్ని యూనియన్లు గుర్తింపు ఏమిటి? ఇది విడ్డురం గా ఉంది అంటూ ఐతేమన భారతీయ మాజ్దూర్ సంఘ్ కీ కూడా భారతీయ జనతా పార్టీ మద్దత్తు ఉంది అని జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కార్మిక సంఘం కనుక గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జి.445 కి కూడా మిగతా యూనియన్ల మాదిరిగానే మాకు అవకాశం ఇవ్వాలని అన్నారు ఈ అంశాన్ని కేంద్ర విద్యుత్ శాఖా మంత్రి ఆర్ .కె సింగ్ దృష్టి కి తీసుకుపోతాను దీనిపై అన్ని అంశాలను పేర్కొంటూ నాకు ఒక లేఖ ఇవ్వండి అని దీనిపై రాష్ట్ర ప్రభుత్వాల తో కూడా మాట్లాడతాను అని, ఏది ఏమైనా భారతీయ మాజ్దూర్ సంఘ్ అనుబంధ కార్మిక సంఘాల బలోపేతం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ నాయకులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి :ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జూలై 6 ప్రజాపాలన ప్రతినిధి:భారత మా జీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ సెంటర్లో ఆయన విగ్ర హా నికి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పూలమాలలు వే సి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బా బు జగజ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియా డారు ,జగ్జీవన్ రామ్ బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన స్వాతంత్ర సమరయోధుడని మరి యు సంఘ సంస్కర్తని , నలభై ఏళ్ల పాటు భారత పా ర్లమెంట్ లో వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా వ్యవహరించారని ,భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయం సూత్రాల యొక్క ప్రాముఖ్యత పై చాలా బ లమైన ప్రాధాన్యత ఇచ్చిన కొద్ది మందిలో జగజ్జీవన్ రామ్ ఒకరని తెలిపారు ,ఈ కార్యక్రమంలో నగర పం చాయతీ ఇన్చార్జ్ చైర్మన్ ,కౌన్సిల్ సభ్యులు ,వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడప గడపలో సంతోషాల "జడివాన"

### ఎక్కడా కూడా ఎమ్మెల్యే గోపిరెడ్డి కి తగ్గని ఆదరణ



నరనరావుపేట.జూలై 6.(ప్రజాపాలన ప్రతినిధి)ం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జడివాన సైతం ఆపలేకపోయింది. నరసరావు పేట పట్టణంలోని 19వ వార్డ్ లో మంగళవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నిర్వహించారు. జడివానను సైతం లెక్క చేయకుండా ఇంటింటికి వెళ్లి మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన మేలును వివరించడమే కాకుండా స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తన కోసం వర్షంలో సైతం ఎదురు చూస్తున్న వార్డ్ ప్రజానీకానికి, వారి ప్రేమాభిమానాలను రుణపడి ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అన్నారు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిస్తామని అన్నారు కోట్ల రూపాయలతో వార్డుల అభివృద్ధిని చేపట్టామని తెలిపారు. రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవాలని మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు గ్రామాల్లోనూ పట్నంలోని ప్రతి కుటుంబం గడపగడప మన ప్రభుత్వంలో ఎంతో ఆదరణ చూపుతున్నారని నియోజవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, రవి, 19వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట.జూలై 6.(ప్రజాపాలన ప్రతినిధి): సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి, భారత్ మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి,భారత్ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులర్పిస్తున్నానంటూ తెలిపారు. దళిత హక్కుల పరిరక్షకులు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దామని సూచించారు.సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం దళిత జాతిని జాగృతం చేసిందని,దళితులకు విద్య,ఉపాధి,గౌరవం,రక్షణ అనే లక్ష్యంతో తెలుగుదేశం ఎప్పుడూ పని చేసిందన్నారు. 2.74 లక్షల మంది దళిత యువత ప్రభుత్వ రుణ సదుపాయాంతో వ్యాపారాలు చేసినా, రోడ్లు, మౌలిక సదుపాయాలతో దళిత కాలనీల్లో వెలుగులు నిండినా అధి తెలుగుదేశం హయాంలోనే అంటూ డా.చదలవాడ పేర్కొన్నారు. దళితుల పై దాడి చేసి, వారి పైనే అట్రాసిటీ కేసులు పెట్టే ప్రభుత్వంపై పోరాడాల్సిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు.బడుగు జాతి బిడ్డల భవిష్యత్ కాలరాస్తున్న ప్రభుత్వం పై తిరుగుబాటుకు దళిత వర్గం సిద్ధంగా ఉండాలని డా.చదలవాడ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొట్ట కిరణ్,గొట్టిపాటి జనార్ధన్ బాబు,అత్తులూరి సుబ్బారావు,కుమ్మేత కోటి రెడ్డి,%+ూ% కుమార్,చితిరాల బాలు,గిద్దల వెంకటేశ్వర్లు,అమర్నాథ్,కె.మధు,బంగారం, మరియబాబు నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



విజయవాడ జూలై 6 ప్రజాపాలనప్రతినిధినగరంలోని బి ఆర్ టి ఎస్ రోడ్డు నందు జింకన క్లబ్ సమీపంలో ఉన్న భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 36వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను వారి విగ్రహానికి పూ లమాలవేసి నివాళులర్పించారుఈ సందర్భంగా ఉ దయభాను మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి కొద్దికాలంలో నే భారత మాజీ ఉప ప్రధానిగా చేశారని, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎ న్నో సంస్కరణలు తెచ్చారని, దేశంలో హరిత విప్లవం సక్సెస్ చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ గారు కీలక పాత్ర పోషించారని, సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేశారని తెలియ జేసారు.

## జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ



నరసాపురం, జులై 6 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం యర్రంశెట్టి వారిపాలెం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యాకమిటి చైర్మన్ పులపర్తి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలోని వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అధిక ప్రాధాన్యమిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన సామగ్రిని ప్రభుత్వం వారికి ఉచితంగా అందజేయడం ద్వారా వారి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని ఆమె అన్నారు. తమ ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను సిద్ధం చేసిందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా 173 మంది విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాకానుక కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకటనరసింహారావు(బాబులు), ఉపసర్పంచ్ తెలగంశెట్టి శ్రీదేవి వాసు, వార్డు మెంబర్లు యర్రంశెట్టి రాంబాబు, రుద్ర రాంబాబు, చవాకుల నాగేశ్వరరావు, గంగిరెడ్ల కిరణ్, హైస్కూల్ ఉపాధ్యాయులు గుడాల సుబ్బారావు, గ్రామ కార్యదర్శి కంచర్ల రఘురామ్, వెల్ఫేర్ అసిస్టెంట్ పోతాబత్తుల రాజారావు, పాఠశాల విద్యా కమిటీ మెంబర్లు, విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## దళిత జాతి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్:ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి.



నరసరావుపేట జూలై 6 ప్రజా పాలన ప్రతినిధి :దళిత జాతి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 36వ వర్ధంతి సందర్భంగా బుధవారం నరసరావుపేట పట్టణంలోని పల్నాడు రోడ్డులో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంఘ సంస్కర్తగా, భారత ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. సమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి జగ్జీవన్ రావు, ఆయన దళితుల కోసం ఎన్నో త్యాగాలు చేశారని అన్నారు అఖండ భారతదేశానికి విశేష సేవలు అందించిన మహా వ్యక్తి అని, దళిత హక్కుల కోసం పోరాడిన వ్యక్తిని అలాంటి వ్యక్తిని ఈరోజు మన గుర్తు చేసుకోవటం సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ వైయస్సార్ సిపి నాయకులు దళిత నాయకులు కందుల ఏజ్ర , పంగులూరి విజయకుమార్ , న్యాయవాది మల్లెల అశోక్ , తలారి నాని, జడ్పిటిసి చిట్టిబాబు, మార్కు తదితరులు పాల్గొన్నారు.

## నాడు - నేడు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఢీల్లీరావు



కంచికచర్ల జూలై 6 ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు కార్యక్రమాలనుఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు కంచికచర్ల పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శా లను తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, అదనపు తరగతి గదుల నిర్మాణానికి తీసుకుంటున్న చర్యలు, నాడు-నేడు పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు, తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు.ప్ర యివేటు పాఠశాలకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని సౌకర్యాలు కల్పించి,సమూల మార్పులు చేయిస్తు న్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా మ రుగుదొడ్లు,ప్రహరీ గోడల నిర్మాణము,మరమ్మత్తులు పనుల్లో నాణ్యత తగ్గకుండా జాగ్రత్త పనులు చేయా లని కలెక్టర్ ఢీల్లీరావు అన్నారు.నాడు %--% నేడు పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను సక్రమంగా పర్యవే క్షించాలని అధికారులుకు సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాధికారి చిట్టిబాబు ప్రధానోపా ధ్యాయులు ఇతర ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 5 రోజుల నుండి కరెంట్ లేక తీవ్ర ఇబ్బందులు

### కనీసం త్రాగటానికి నీళ్లు కూడా లేవు

### పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న జైఎల్ఎం గ్రేడ్2, లైన్ ఇన్స్పెక్టర్ ఇష్టారాజ్యం




కారంపూడి...జులై 06...ప్రజాపాలన.. ప్రతినిధి.... మండలంలోని పేట సన్నిగండ్ల గ్రామంలో వారం రోజుల నుండి కరెంట్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరు. పేట సన్నిగండ్ల గ్రామ ప్రజలు కారంపూడి స్థానిక సబ్ స్టేషన్ నందు మీడియాతో మాట్లాడుతూ కనీసం త్రాగడానికి కూడా నీళ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నాము. కనీసం మా గ్రామానికి లైన్ మాన్ కూడా లేని దౌర్భాగ్య పరిస్థితి ఎందుకు ఏర్పడింది అంటూ సబ్ స్టేషన్ లోని అధికారులను విమర్శించారు. కనీసం జైఎల్ఎం గ్రేడ్2, లైన్ ఇన్స్పెక్టర్ లు తమ ఇష్టారాజ్యంగా మలుపుకొని గ్రామ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీరు మాత్రం పట్టణాలలో నివసిస్తూ అన్ని సౌకర్యాలుతో ఉంటున్నారు. కానీ గ్రామాలలో ప్రజలను మాత్రం చీకటిలోకి నేట్టేస్తున్నారు. అధికారులు కనీసం మా సమస్యలు చెప్పుకుందామని ఫోన్ చేసినా కూడా ఫోన్ ఎత్తని పరిస్థితిలో ఉ



ండిపోయారు. అధికారులు మాత్రం నెలనెలకు వేలకు వేలు జీతాలు తీసుకుంటారు కానీ ప్రజల సమస్యలు మాత్రం తీర్చే సమస్య లేకుండా పోయింది. ఇంత వ్యవహారం జరుగుతున్నా కూడా అధికారులు మాత్రం చూస్తూ ఉండిపోయారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఆంధ్రప్రదేశ్ బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు.



నరసరావుపేట. జూలై 6 ( ప్రజా పాలన ప్రతినిధి): బాబు జగజ్జీవన్ రామ్ 36వ వర్ధంతి కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో పల్నాడు రోడ్డులో గల బాబు జగజీవన్ రావ్ విగ్రహం వద్ద ఆంధ్ర ప్రదేశ్ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అట్లూరి బాల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పూలమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగినది . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ దళితుల అభ్యున్నతి కోసం , వారి యొక్క జీవన విధానాలు మెరుగుపడాలని వారి కోసం అహర్నిశలు కష్టపడి భారత దేశ ఉప ప్రధానిగా ఎదిగిన ఏకైక గొప్ప వ్యక్తి బాబు జగజీవన్ రావు అని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేష్ రాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొందుల శ్రీనివాస్ సింగ్ , రాష్ట్ర అధికార ప్రతినిధి కటారి శివరామకృష్ణ , రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్నపురెడ్డి మంగయ్య కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళు లర్పించినారు.

## ఎమ్మార్పీఎస్ ఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు...



నరనరావుపేట. జూలై 6.(ప్రజాపాలన ప్రతినిధి) ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 36వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం పల్నాడు రోడ్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీరయ్య మాదిగ మాట్లాడుతూ దళిత బిడ్డగా మొట్టమొదటిసారి పార్లమెంట్లోకి అడుగుపెట్టిన గొప్ప వ్యక్తిని అన్నారు. భారతదేశ ఉప ప్రధానిగా చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. కేంద్రంలో ఎన్నో శాఖలను మంత్రిగా చేశాడని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పార్లమెంట్లో ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి జగ్జీవన్ రామ్ అని అన్నారు. అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతుందని ప్రాణాలను లెక్కచేయకుండా రాజ్యాంగాన్ని పార్లమెంట్లో ప్రవేశపెట్టారని అన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు మోదుగుల ప్రేమ కుమార్ మాదిగ జంగాల మున్నా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు సర్కారు బడులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు



పల్నాడు జిల్లా బ్యూరో. జూలై 6.(ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు ప్రాంతంలోని సర్కారు బడులలో ఉపాధ్యాయుల కొరతను తీర్చి విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకృష్ణదేవరాయలు మంచి ఆలోచనకు శ్రీకారం చుట్టరు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సేవలు అందించేందుకు అయన చేపట్టిన మంచి ఆలోచనే ఇప్పుడు పల్నాడు ప్రాంతంలోని విద్యార్థులకు వరంగా మారిందని చెప్పవచ్చు. ప్రభుత్వ పాఠశాలలో విద్యవాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయుటంలో అయన కృషి అద్భుతం. అయన మదిలో వచ్చిన ఆలోచనతో ప్రతిఒక్క విద్యార్థికి సరస్వతి కటాక్షం అందుతుంది అనటం అక్షరసత్యంగా చెప్పవచ్చు. ఒక వైపు నిరుద్యోగ యువతకు ఉపాధిని అందించి మరోవైపు పల్నాడు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వాలంటీరీ వ్యవస్థ ఎంతగానో కృషిచేస్తుంది. పల్నాడు ప్రాంతానికి సంబంధించి ఎంతో మంది రాజకీయనాయకులు పార్లమెంట్ సభ్యులుగా పనిచేసినప్పటికి విద్య వ్యవస్థను మేరుగుపరచాలన్న ఆలోచన సరస్వతి పుత్రుడైన ఎంపి శ్రీకృష్ణదేవరాయలు కే ఇటువంటి మంచి ఆలోచనలు రావటం వాటిని అమలు చేయటం ఆయనకే సాధ్యమైందని రాజకీయ మేధావులు ప్రశాంసిస్తున్నారు. పల్నాడు జిల్లాలో 49 పాఠశాలలో 62మంది వాలంటీర్లను నియమించే ప్రక్రియ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అమలు చేయించారు ఎంపి శ్రీకృష్ణదేవరాయలు. డిగ్రీ చదివిన వారికీ తమ సంస్థ అయినా విజ్ఞాన్ సంస్థ ద్వారా అనుభవజ్ఞులైన సిబ్బందితో 45 రోజుల పాటు శిక్షణని అందించి ఒకొక్క వాలంటీర్ కు 8000 జీతంతో వారి సొంత ఊర్లలోని ప్రభుత్వ పాఠశాలలో నియామకాలు జరుపటం అద్భుత పరిణామమని పల్నాడు ప్రజలు భావిస్తున్నారు. వాలంటీర్లకు మరింత గైడ్ లైన్స్ ఇచ్చి ప్రభుత్వ ఉపాధ్యాయులు వీరితో పనిచేపించుకుంటే ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలు మేరుగ్గా ఉంటాయని తెలుస్తుంది. సొంత ఊర్లో ఉద్యోగం కావటంతో వాలంటీర్లకు గ్రామస్తులకు మంచి సత్సంబంధాలు ఉంది విద్యార్థుల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని ఎంపి ఆలోచన. ఈ ఆలోచన నేపథ్యంలోనే ప్రభుత్వ పాఠశాలల పై లావు చూపు పడిందని చెప్పవచ్చు. వినూత్న ఆలోచనతో ఎంపి శ్రీకృష్ణదేవరాయలు చేస్తున్న ప్రజాసేవ నిజంగా అభినందించవలసిందే. ఆలోచనలు అందరికి వస్తాయి వాటిని అమలు చేయటంలోనే గొప్పతనం ఉంది. విద్యకుటుంబం నుండి వచ్చిన వ్యక్తి కావటంతో ఎంపి లావు పల్నాడు విద్య వ్యవస్థ అభివృద్ధికి కృషిచేస్తూ ఒక వైపు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ మరోవైపు పల్నాడు జిల్లాలోని ప్రభుత్వపాఠశాలలలోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దెందుకు కృషిచేస్తున్న ఎంపిని పల్నాడు ప్రజలు అభినందిస్తున్నారు.

## గ్రూప్ వన్ విజేతను అభినందించిన కోళ్ళ



భీమవరం, జూలై 6 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం పట్టణానికి చెందిన గ్రూప్ వన్ విజేత నందిపాటి ప్రేమాన్వితను తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు బుధవారం వారి మిత్రబృందంతో కలిసి శాలువాకప్పి సన్మానించి తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఈసందర్భంగా కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ కుటుంబానికి సన్నిహితంగా ఉండే మిత్రుడు నందిపాటి రామకృష్ణ, చంద్రకళ దంపతుల కుమార్తె ప్రేమాన్విత ఇంజినీరింగ్ ప్రదమశ్రేణిలో ఉత్తీర్ణరాలై మంచి పట్టుదల,, క్రమశిక్షణ, అంకురితదీక్షతో గ్రూప్ 1పరీక్షలలో విజయం సాధించి ఇంటర్వ్యూలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపీడీవోగా ఎంపిక కావడం చాలా సంతోషకరమని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గంటా త్రిమూర్తులు, పంతం వెంకటసతీష్, ఎలమంచిలి శ్రీనివాస్, కాపా అమరబాబు, కోళ్ళ నాగబాబు, కాసాని రామాంజనేయులు, భూపతిరాజు బుచ్చిరాజు, గూడూరి సుబ్బారావు, పడమట నరసింహమూర్తి, మద్దుల మూర్తి, మరపట్ల శ్యాంబాబు, తిప్పా బాలముత్యం తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పండితుడు జీవీఎల్ నరసింహారావు: జన్మదిన వేడుకలలో వ్యాఖ్యానించిన బిజెపి రాష్ట్ర నాయకులు మేకల లక్ష్మణ్



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ నాయకులు రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు నేడు జన్మదిన సందర్భంగా విజయవాడలో ఆయన నివాసంలో బిజెపి నాయకులు జాతీయ టొబాకో బోర్డు చైర్మన్ ఎడ్లపాటి రఘునాథ బాబు మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మేకల లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎల్ నరసింహారావు దేశ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తూ ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం చేస్తూ ప్రజా సమస్యల పట్ల శబ్ద వహించి రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం పలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుటలో సఫలీకృతులయ్యారని నేడుజీవిఎల్ నరసింహారావు జన్మదినోత్సవ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి పూలతో అభినందనలు తెలియజేయడం సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం మరియు రాష్ట్రప్రజల సమస్యలపై రాజ్యసభలో గళం విప్పి పలు సమస్యలపై చురుగ్గా వ్యవహరిస్తూ పరిష్కరిస్తున్న వ్యక్తి జివిఎల్ నరసింహారావు అని రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ రంగంలో ప్రత్యేకత చాటుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు రాజ్యసభ సభ్యులు శ్రీ జీవీఎల్ నరసింహారావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వైసిపి రాష్ట్ర స్థాయి ప్లీనరీ కొరకు సన్నాహక సమావేశం నిర్వహించిన కే డి సి సి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు



పెనుగంచిప్రోలు జూలై6 ప్రజాపాలన ప్రతినిధి:వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి ప్లీనరీకొరకు మండల స్థాయి సన్నాహక సమావేశం సామినేని ఉదయభా ను సూచనతో పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో జరిగినది ఈ కార్యక్రమంలో కే డి సి సి చైర్మన్ శ్రీ తన్నీరు నాగేశ్వరరావు ఎంపీపీ శ్రీ మార్కపు డి గాంధీ మండల పార్టీ ప్రెసిడెంట్ ఓట్ల నాగేశ్వరరావు గుంటుపల్లి శ్రీనివాసు,కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ జాన్మియా,సర్పంచులు ఎంపీటీసీలు పాపినేని వెంక టేశ్వరరావు,జక్కులూరి రాంబాబు, జొన్నలగడ్డ కిషో ర్, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారా వు, బోసెట్టిబ్రహ్మం,పిడికిటి.కోటేశ్వరరావు,వెంకట్రావు,లోకేష్ అచ్యుతరావు,కృష్ణ, దానయ్య గంగూరి ప్రసాద్ రా వు,బెజవాడ శ్రీనివాసరావు వివిధ గ్రామాల నాయకు లు సభ్యులు పాల్గొన్నారు,నాయకులు మాట్లాడుతూ పెనుగంచిప్రోలు మండలం నుండి 26 బస్సులు వెళ్తా యని ప్రతి గ్రామం నుండి కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సానుభూతిపరులు విరివిగా పాల్గొ ని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చెప్పి వారు తెలియజేశారు.

## పార్టీని మరింత బలోపేతం చేయాలి: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూలై 6 (ప్రజాపాలన ప్రతినిధి) :గ్రామాలు, పట్టణంలో నూతనంగా నియమిస్తున్న పార్టీ కమిటీలు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రాయలం గ్రామంలో పార్టీ గ్రామ ప్రెసిడెంటుగా చినమిల్లి శ్రీనివాస్ (పంచదార శ్రీను)ను పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని అంతే కాకుండా ప్రజల సంక్షేమ కోసం ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా నవరత్న పథకాల్లో భాగంగా ప్రతి కుటుంబానికి లక్ష నుండి ఐదు లక్షల వరకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు ఇంటి స్థలాలు పంపిణీచేసి ఇంటి నిర్మాణానికి రూ. 1 లక్ష 80 వేల నిధులను లబ్ధిదారులకు అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4 లక్షలమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. ఈ సంక్షేమ పథకాలన్నింటిని ప్రజల్లోకి తీసుకువెళ్ళి ప్రభుత్వ సుపరిపాలనను వారికి తెలియజేయాలని ఆయన సూచించారు. ప్రతిపక్షాలు తమ ప్రభుత్వ పనితీరుపై లేనిపోని ఆరోపణలను గుప్పిస్తున్నాయని ఆ ఆరోపణలను పార్టీ నాయకులు తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో చినమిల్లి వెంకట్రాయుడు, చినమిల్లి నాగన్న, చినమిల్లి తాతాజీ, చినమిల్లి బాబి, చెల్లబోయిన బుజ్జి, పస్తుల రాంబాబు, ఉన్నమట్ల రాజ్ కుమార్, ఎలీషా, గోరా రమేష్, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహాయోధుడు బాబు జగజ్జీవన్ రామ్ తన్నీరు నాగేశ్వరరావు



పెనుగంచిప్రోలు జూలై 6 ప్రజాపాలన ప్రతినిధి:భా రత మాజీ ఉప ప్రధాని భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు అణగారిన వర్గాల కోసం అలుపెరగని పో రాటం చేసిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్ యొక్క వర్ధంతిని మండల పరిషత్ కార్యాలయం పెనుగంచి ప్రోలులో మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ మార్కపుడి గాంధీ అధ్యక్షతన జరిగినది వారు మాట్లాడుతూ వారి ఆశయాలను కొనసాగించడమే వారికి ఘనమైన నివాళులు అని చెప్పి ఎంపీపీ తెలియజేశారు.ము ఖ్యఅతిథిగా హాజరైన కేడీసీసీ బ్యాంకు చైర్మన్ శ్రీ త న్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక న్యా యం రాజ్యాంగంలో పొందుపరచబడిందని దానికో సం పోరాటం చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రావ్ అని అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నల భై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మం త్రిగా పనిచేశాడని భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయం లో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరిన ప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచు కోవాల్సిన విషయం అని తన్నీరు అన్నారు ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఊట్ల నాగేశ్వర రావు,గుంటుపల్లి వాసు, కో- ఆప్షన్ సభ్యులు సయ్య ద్ జాన్మియా,వివిధ గ్రామాలను సర్పంచులు ఎంపీటీ సీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## వంగవీటి రంగా పై అభిమానంతో 30 వేలు విరాళం

### మండల తెలుగు యువత అద్యక్షులు, గుండా శివప్రసాద్



గోకవరం, జులై 6 ప్రజా పాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా, గోకవరం,మండల కేంద్రం లో కాపుయువజనసంఘం ఆద్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న వంగవీటి మోహన రంగ, ఎస్వీ రంగారావు, విగ్రహల నిర్మాణ పనులు లో బాగంగా, విగ్రహాల స్టేజ్, గ్రానైట్ పనుల నిమిత్తం, గోకవరం మండల తెలుగు యువత అధ్యక్షులు గుండా శివప్రసాద్ 30,000 (ముప్పై వేలు) రూపాయలను, విరాళం గా అందించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అందరికీ ఆయన ఒక స్ఫూర్తి అని, వంగవీటి రంగా ప్రతి ఒకరి మనసులోనూ చిరస్థాయిగా నిలిచిన నాయకుడన్నారు.అదేవిధంగా సినిమా రంగం లో అత్యంత ప్రజాదరణ పొందిన నటుడు ఎస్వీ రంగారావు అని,తన సినిమాలు ద్వారా,సమాజంలోని ప్రజలకు అనేక మంచి సందేశాలు ఇచ్చిన మహా నటుడన్నారు. అలాంటి వారికోసం నేను అందించిన విరాళం చాలా చిన్నపాటిదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తన వంతు విరాళం అందించిన శివప్రసాద్ ను, గోకవరం కాపు యువజన సంఘం ప్రతినిధులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజాసమస్యలపై సిపిఎం పాదయాత్ర



నందిగామ జూలై6 ప్రజా పాలన ప్రతినిధి ప్రజా సమ స్యలపై సిపిఎం పాదయాత్ర చేపట్టిందిడివిఆర్ కాలనీ 18వ వార్డులో పాదయాత్ర నిర్వహించారు. ఈసంద ర్భంగా సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కటా రపు గోపాల్ మాట్లాడుతూ డివిఆర్ కాలనీలో ప్రభు త్వ పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత 18 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న 18 వ వార్డులో ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలన్నారు. 500 పైగా విద్యార్థులు పాఠశాల లేక నందిగామ రావ టంతో అనేక ఇబ్బందిపడుతున్నారు,తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారిందని తెలిపారు. స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరారు. అంతర్గత రహదారులు, సిసిరోడ్లు, డ్రైయినేజిలు నిర్మించాలని డిమాండ్ చేశా రు. తాగునీటి సమస్యలు పరిష్కారం చేయాలని కో రారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం, శ్రీనివాస్ గోపి నాయిక్ , ఉప్పు శ్రీను ,రోశయ్య, పుల్లయ్య, బత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పా ల్గొన్నారు.

## ప్రాథమిక విద్యను ఉన్నత విద్యలో విలీనం చెయ్యొద్దు: తోట సీతారామలక్ష్మి



భీమవరం, జూలై 6 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యా పాఠశాలలలోని 3,4,5 వ తరగతులను ఉన్నత విద్య పాఠశాలలో విలీనం చేయడం ఉపసంహరించుకోవాలని కోరుతూ తెదేపా నేతలు పట్టణంలోని మౌలానా అబ్దుల్ కలాం పాఠశాల వద్ద బుధవారం నిరసన వ్యక్తంచేశారు. ఈకార్యక్రమానికి హాజరైన జిల్లా పార్టీ అధ్యక్షురాలు, నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ 3, 4,5 వ తరగతులను ఉన్నత విద్య పాఠశాలలో విలీనం చేయడంపట్ల విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారని వెంటనే ఈనిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడంవల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు దూరప్రాంతాలకు ప్రయాణం చేయవలసి ఉండటంవల్ల అసౌకర్యంగా ఉంటుందని వెంటనే ఈనిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కనుమరుగుచేసి కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించాలనే పదకంలో భాగంగానే ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టారని ఆరోపించారు. పట్టణ కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య దశలో విద్యార్థులు చిన్న వయస్సులో ఉండేవారిని హైస్కూల్ విద్యార్థులతో కలవడం సరికాదన్నారు..ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మెరగాని నారాయణమ్మ నాయకులు ఎండి నౌషాద్, మెంటే గోపి, మైలాబత్తుల హైజాక్ బాబు, మాదాసు కనకదుర్గ, కోళ్ల నాగబాబు, ఎండి షబీనా, నసీమాబేగం, చల్లబోయిన గోవింద్, ఎండి షాభు, గంటా త్రిమూర్తులు, మద్దుల రాము, కొట్టు బాబులు, చల్లబోయిన సుబ్బారావు, పంతం వెంకటసతీష్, పడమట సోమేశ్వరరావు, పడమట నరసింహమూర్తి, దొంగ వెంకటేశ్వరరావు, నేదునూరి గంగాధరం, చెల్లబోయిన జయరాజ్, గూడూరి సుబ్బారావు, తుమ్మిడి సుబ్బారావు, ఎండి ఫిరోజ్, కటికల పల్లారావు, తుంపుడి వెంకటకృష్ణ గుప్తా, కోరిపల్లి శ్రీనివాస్, ములుగుర్తి ప్రకాష్, ములుగుర్తి శ్రీనివాస్, పాల శ్రీరామదాసు, ఎలమంచిలి శ్రీనివాస్, కాపా అమరబాబు, భూపతిరాజు బుచ్చిరాజు, తిప్ప బాలముత్యం, మిర్తిపాటీ గున్నేశ్వరరావు, మద్దుల మూర్తి, మరపట్ల శ్యాంబాబు, మల్లువలస రాము తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్



మచిలీపట్నం టౌన్ : 06 జులై ప్రజాపాలన :కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర కృష్ణ వారి ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 121 జయంతి సందర్భంగా పర్సు పేట పట్టాభి రెడ్ క్రాస్ బిల్డింగ్ నందు యువత తొ బ్లడ్ డొనేషన్ కార్యక్రమం చేయడం జరిగింది తదనంతరం మచిలీపట్నం నోబుల్ కాలేజ్ కాలేజ్ నందు జయంతి సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర ఎ. పి. ఏ సీతారాం అధ్యక్షతన జరిగిన సమావేశం ఏర్పాటు చేసి వచ్చిన అతిథుల ద్వార డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలు ఆయన అనుసరించిన పద్ధతులు యువత ఎలా పాటించాలో వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫణీ ధూర్జటి , విద్యార్థుల అలవర్చుకో వలసిన లక్షణాలు పాటించవలసిన పద్ధతులు గురించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి కి సాప్ జిల్లా అధికారి ఝాన్సీ లక్ష్మి ,రెడ్ క్రాస్ సొసైటీ మేనేజర్ శంకర్ నాథ్ భవిరి , రాష్ట్ర యువ మోర్చా పదాదికారి బాపట్ల పార్లమెంట్ ఇన్చార్జ్ నాగలింగం, అయోధ్య రామ చంద్ర రావుగారు నెహ్రూ యువ కేంద్ర మెంబర్ స్కై భీమాల వినోద్ కుమార్ , కాలేజీ ప్రిన్సిపాల్ ఎర్నెస్ట్ , మరియు నెహ్రూ కేంద్ర వాలంటీర్లు విద్యార్థులు యువత పాల్గొన్నారు

## కారంపూడి ఎంపీడీవో గా జి శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరణ



కారంపూడి.. జులై06...ప్రజాపాలన.. ప్రతినిధి :స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన జి. శ్రీనివాసరెడ్డి ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకొచ్చిన యెడల త్వరగా పరిష్కారం చేస్తామని మండల ప్రజలకు మీడియా ద్వారా తెలియజేశారు.

## పిట్టలవాని పాలెం ఎంపీడీవోగా శ్రీదేవి



పిట్టలవాని పాలెం(ప్రజాపాలన)06: పిట్టలవానిపాలెం నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శ్రీదేవి బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అమర్తలూరు మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ శ్రీదేవి మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల పట్ల తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవోను నాయకులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పలువురు కలిసి అభినందనలు తెలియజేశారు.

# మెరుగైన పారిశుద్ధ్యంతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంతో డివిజన్లన్నీ సంపూర్ణ ఆరోగ్యకర ప్రాంతాలుగా విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 23వ డివిజన్ సూర్యనారాయణ వీధిలో చెత్త సేకరణ డబ్బాల పంపిణీ కార్యక్రమంలో వైసీపీ డివిజన్ ఇంఛార్జి ఆత్మకూరు సుబ్బారావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర వ్యర్థ పదార్థాలను వేర్వేరుగా సేకరించవలసిన ఆవశ్యకతపై గృహ యజమానులకు వివరించారు. ఇంట్లో నుంచి మురుగునీరు రోడ్లపైకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్లాప్ కార్యక్రమం క్రింద కేటాయించిన వాహనాలను సద్వినియోగపరచుకుంటూ.. నగర పరిశుభ్రతకు ప్రజలందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ముఖ్యంగా శానిటేషన్ సిబ్బంది నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని.. దోమలు ఎక్కువగా ఉండే ప్రదేశాలు, నీరు నిలిచే ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. సైడ్ డ్రెయిన్లలో ఎప్పటిప్పుడు పూడిక తీయవలసిందిగా ఆదేశించారు. ఇంటి నుంచి చెత్త సేకరణ, సెగ్రిగేషన్ పై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకుంటేనే నగరం మరింత సుందరీకరణ దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని



ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. నగరంలో ప్రతిరోజు 450 టన్నులకు పైగా చెత్త బయటకు వస్తుందని.. ఆ చెత్తను ఎప్పటికప్పుడు గుంటూరులోని జిందాల్ కంపెనీకి పంపడం జరుగుతోందన్నారు. అలాగే అజిత్ సింగ్ నగర్ డంపింగ్ యార్డులో పేరుకున్న 7వేల టన్నుల చెత్తను కూడా జక్కంపూడికి తరలిస్తున్నట్లు వెల్లడించారు. వీలైనంత త్వరలో తరలింపు ప్రక్రియను పూర్తిచేస్తామని తెలియజేశారు. ఎక్సెల్ ప్లాంట్ వద్ద ఆకతాయిలు, గంజాయి బ్యాచ్ లతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా.. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు, పోలీసుల నిరంతర నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో విజయవాడ నగరం ప్రస్తుతం మూడో స్థానంలో ఉందని, తొలి స్థానమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ఇందుకు ప్రజల సహాయ సహకారాలు ఎంతో ముఖ్యమని వెల్లడించారు. అలాగే ప్రతి డివిజన్ ను చెత్తరహితంగా తీర్చిదిద్ది ఆరోగ్యకర వాతావరణం కల్పించేందుకు కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, డివిజన్ కోఆర్డినేటర్ ఒగ్గు విక్కీ, నాయకులు వెన్నం రత్నారావు, చల్లా సుధాకర్, ఆత్మకూరి అప్పారావు, నిరంజన్, పసుమర్తి రాజేష్, పార్టీ శ్రేణులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి నేత కందుల కొండయ్య దొర రెండో వర్ధంతి

### కొండయ్య దొర చిరస్మరణీయుడు ఆయన సేవలు కొనియాడిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

గోకవరం జులై 6 ప్రజాపాలన ప్రతినిధి: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గండేపల్లి మండలం మురారి గ్రామంలో దివంగత తెలుగుదేశం పార్టీ నేత కందుల కొండయ్య దొర



రెండవ వర్ధంతి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గండేపల్లి మండల టిడిపి అధ్యక్షు లు పోతుల మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై కొండయ్య దొర విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం జ్యోతుల నవీన్ మాట్లాడుతూ కందుల కొండయ్య దొర ఆస్తులు కన్నా ఎక్కువ అభిమానాన్ని సంపాదించారని ఎంతమంది గుండెల్లో కొండయ్య దొర గారికి స్థానం ఉందంటే ఆయన చేసిన దానధర్మాలు మంచి పనులు సాయం అంటూ ఎవరు వచ్చినా వెనక్కి పంపకుండా చేతికి ఎముక లేనట్టుగా చేశారని అన్నారు. ఈ ప్రాంతానికి తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆయన ప్రజల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోతారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడిగా రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ గా రాష్ట్ర సివిల్ సప్లయర్స్ డైరెక్టర్ గా గండేపల్లి ఎంపీపీగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన మనకు దూరమై రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇంకా మన మధ్య ఉన్నట్టుగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిలుకోర్పు లచ్చయ్య దొర,%ం జ ం% అప్పలరాజు, కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, మురారి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజారావు, క్లస్టర్ ఇంచార్జి బొల్లం రెడ్డి రామకృష్ణ, కొండయ్య దొర కుమారుడు విజయ్, కొండయ్య దొర సోదరుడు కందుల చిట్టిబాబు, కందుల వినయ్ ,గండేపల్లి మండల ఐటీడీపీ ఛాంపియన్ ముమ్మన కాశీ విశ్వనాథ్. గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు వెలమాటి కాశి చంద్రాల మల్లేశ్వరరావు, ఉండవల్లి బుల్లి రాజు, వెంకన్న దొర, కంటిపూడి రామయ్య, భాస్కరరావు, అన్నవరం, మైలవరపు శ్రీను, పాలచర్ల సత్యనారాయణ, తాళ్లూరు సర్పంచ్ షీలామంతుల వీరబాబు, ఉండవిల్లి శ్రీను, సేవ తమన్నా, వడ్డీ వెంకట్రావు, అడుసుమిల్లి రాజబాబు చేవా బుల్లి దొర, నిమ్మలపూడి రాంబాబు, అట్రూ విశ్వనాథం, ఆత్కూరి రాము, తాళ్లూరు దొర, గండేపల్లి మండలం నుంచి జగ్గంపేట నియోజకవర్గం నుంచి వందలాదిమంది కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## బడికి వెళ్లడం ఒక వరంగా మార్చిన జగనన్న విద్యా కానుక: సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి

పెనుగంచిప్రోలుజులై6 ప్రజాపాలనప్రతినిధి:రాష్ట్రం లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటి నుంచి ప దో తరగతి వరకు చదువుతున్న 47,40,421



మంది విద్యార్థులకు సోమవారం రూ.931.02 కోట్లఖర్చుతో జగనన్న విద్యాకానుక కిట్లను అందజేసారు. అందు లో భాగంగా పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయ తీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి ఆధ్వర్యంలో గ్రా మంలో పలు పాఠశాలల్లో జగనన్న విద్యా కానుక కిట్ల ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు బడులు తెరిచేశారు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు లేకుండా పిల్లలను బడికి ఎలా పం పాలని తల్లులెవరూ బాధపడటం లేదని, కార్పొరేట్ స్కూళ్లలో చదివే పిల్లల్లా తమ పిల్లలు షూ, బెల్టు, వ ర్క్ బుక్‌లు, డిక్షనరీల వంటివి వాడలేరేమో అని ఏ తల్లీ చింతించడం లేదని, ఎందుకంటే గతంలో ఎన్న డూ లేని విధంగా బడులు తెరిచిన రోజు నుండే ఆ పిల్లలందరికీ అపురూపమైన విద్యాకానుక అందిస్తోం దన్నారు. ప్రతి విద్యార్థికి ఉ చితంగా బైలింగువల్ పా ఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు, వర్క్ బుక్‌లు, 3 జతల యూనిఫాం క్లాత్ కుట్టుకూలితో సహా, ఒక జత బూ ట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు, ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్–తెలుగు డిక్షనరీ లభిస్తున్నాయని తె లిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, ఎంపీటీసీ సభ్యులు జంగం వీర మ్మ,చాట్ల సుశీలగ్రామ పంచాయతీ సిబ్బంది, సచివా లయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, వాలంటీ ర్లు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనేక అవకాశాలు: మచిలీపట్టణం ఎం.పి.బాలశౌరి

మచిలీపట్నం టౌన్ : 06 జులై ప్రజాపాలన :మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మచిలీపట్టణం పార్లమెంట్ పరిధిలోఉన్న నిరుద్యోగులు మరియు చిన్న చిన్న వ్యాపారస్తులకు మేలు కలిగేలా కేంద్రపరిశ్రమల శాఖా మంత్రి వర్యులతో, బ్యాంక్ సి ఎండీలతో సమావేశమై వీరికి కావలసిన ఆర్థిక సహాయ సహకారాలు అందించేలా ప్రణాళికను రూపొందించారు. దీనిలో భాగంగా పెడన ఎంపిడిఓ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల కేంద్రం,





కృష్ణాజిల్లా వారు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా పరిశ్రమల కేంద్రం, జనరల్ మేనేజర్ శ్రీ ఆర్.వెంకట రావు మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనేక అవకాశాలను వివరించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఐ డి పీ 2020–23 ద్వారా జనరల్ క్యాటగిరి వారికి 20 లక్షలు వరకు బీసీ మహిళలకు 50 లక్షలు వరకు ఎస్ సి /ఎస్ టి క్యాటగిరి వారికీ కోటి రూపాయలు వరకు సబ్సిడీఎస్ ఇవ్వటం జరుగుతుంది అని తెలియజేసారు , కేంద్ర ప్రభుత్వాలు వారు వివిధ పథకాలు ద్వారా అందిస్తున్న రాయితీల వివరాలు, నిరుద్యోగ యువతకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుకు ప్రధాన మంత్రి ఉపాధి పథకం(పీ యమ ఈ జి పీ ) ద్వారా యూనిట్ల స్థాపనకు ఉన్న అవకాశాలను వివరించారు. ఈ పథకం కింద 50 లక్షలు పెట్టుబడి వరకు తయారీ రంగ పరిశ్రమలు, 20 లక్షలు పెట్టుబడి వరకు సేవ రంగ పరిశ్రమలు స్థాపించుకోవచ్చును అని తెలియజేసారు.గూడూరు, పెడన మండలాల నుండి వివిధ వర్గాలకు చెందిన 50మందికి పైగా ఔత్సాహికులు రిజిస్టర్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఔత్సాహికులు అడిగిన సందేహాలకు పబ్లిక్ పాలసీ అధికారి అధి రాజ్ సింగ్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. వెంకట రావు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ డి విజయ కుమార్, ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు, డైరెక్టర్ గోరిపర్తి రవి , ఎంపీడీవో రామనాథం తో పాటు మచిలీపట్టణం పార్లమెంటు సభ్యులు శ్రీ బాలశౌరి వారి కార్యాలయం తరపున ఢిల్లీ నుండి వచ్చిన పబ్లిక్ పాలసీ అధికారి శ్రీ అధిరాజ్ సింగ్ మరియు జిల్లా పరిశ్రమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ 136వ వర్ధంతి



పామర్రు,ప్రజాపాలన ప్రతినిధి జులై 6:పామర్రు టౌన్ లో శాసనసభ్యులు కార్యాలయం నందు భారతదేశ మాజీ ఉప ప్రధాని,స్వతంత్ర సమరయోధుడు,గొప్ప మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 36వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి,అనంతరం దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులుకైలే అనిల్ కుమార్,కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏడీఏ చౌదరికి ఘన సన్మానం



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి)ఆలమూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులుగా సుదీర్ఘంగా తన సేవలు అందించి సాధారణ బదిలీల్లో భాగంగా రంపచోడవరం ఏ.డి.ఏగా బదిలీపై వెళ్లిన సి.హెచ్.కె.విశ్వనాథచౌదరిని తెదేపా నేతలు బుధవారం ఘనంగా సన్మానించారు. డివిజన్ లో రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేసిన చౌదరి సేవలు అభినందనీయమని, వారు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెదేపా నేతలు తమ ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల తెలుగురైతు అధ్యక్షుడు గొడవర్తి బాబి, వంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబు,దండంగి రామారావు, గన్ని విష్ణు,గుత్తుల శ్రీనివాస్, సిద్దిరెడ్డి పెద్దకాపు, కడియాల శ్రీను,గొడవర్తి నాగేశ్వరరావు,ఈదల రాంబాబు తదితర తెదేపా నేతలు పాల్గొన్నారు.

## బాధ్యతతో వ్యవహరించాలి: ఎంపీడీఓ జాన్ లింకన్

### మండల డిజిటల్ అసిస్టెంట్ లతో సమావేశంలో ఎంపీడీఓ



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి): విధుల్లో బాధ్యతతో వ్యవహరించాలని ఎంపీడీఓ జాన్ లింకన్ సూచించారు. ఆలమూరు మండల ఆయా గ్రామ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ లు బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పచ్చని మొక్కలను అందించి స్వాగతించారు. ఈ సందర్భంగా ముందుగా వారి వారి సచివాలయ స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ డిజిటల్ అసిస్టెంట్ సేవలు ముఖ్యమైనవని బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ లు పాల్గున్నారు.

## మత్స్యకారుల ఆచూకీ కనిపెట్టేందుకు అవసరమైన చర్యలు:ఎమ్మెల్యే పేర్ని నాని

మచిలీపట్నం టౌన్ : 06 జులై ప్రజాపాలన: సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కనిపెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకొంటున్నట్లు మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య ( నాని ) వారి కుటుంబసభ్యులకు దైర్యం చెప్పారు. బుధవారం ఉదయం బాధితుల ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించారు. పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సహాయక చర్యలు గత రెండు రోజుల నుంచి ప్రారంభించినట్లు మత్స్యకారుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పేర్ని నాని ఓదార్చారు. ప్రభుత్వం మీ అందరికి అండగా ఉందని వారికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల ఒకటవ తేదీన మచిలీపట్నం మండలం క్యాంబెల్ పేటకు చెందిన పలువురు మత్స్యకారులు తమ జీవనోపాధి కోసం నాలుగు పడవలలో చేపలవేటకు వెళ్లారని చెప్పారు. వీరంతా తూర్పు గోదావరి జిల్లా అంతర్వేది తీర ప్రాంతంలో చేపల వేట ముగించి కడలిలో లభ్యమైన మత్స్య సంపదతో మూడు పడవలు మచిలీపట్నం వైపునకు బయలుదేరాయన్నారు. సరకుతో నిండిన 4 వ పడవలో ఇంజన్ లో సాంకేతికపరమైన ఇబ్బంది ఎదురవడంతో ఆ బోటు ఎటూ కదలక మొరాయించిందని తెలిపారు. ఆ పడవలో కేవలం ఒకే ఒక సాధారణ కీ ప్యాడ్ ఫోను ఉందని, ఆ ఫోనులో చార్జింగ్ సైతం పూర్తికావడంతో బాహ్య ప్రపంచానితో వారికి సంబంధాలు తెగిపోయన్నారు . దీనికి తోడు సముద్రంలో బలమైన కెరటాలు తాకిడికి ఆ పడవ ఏదో ఒక తీరప్రాంతానికి చేరి ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సముద్రంలో తప్పిపోయిన ఆ పడవ బలగం ఏడుకొండలకు చెందినదని ఈ పడవలో విశ్వనాధ పల్లి చినమస్తాన్ (51సం.) రమణి చిన నాంచారయ్య(64). చెక్కా నరసింహారావు (31), మోకా వెంకటేశ్వరరావు(44) అనే నలుగురు మత్స్యకారులు ఉన్నారని మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని తెలిపారు. సహచర మత్స్య కారులతో 4 వ బోటులో తప్పిపోయినవారు చివరిసారిగా 3వ తేదీ సాయంత్రం 7.30 గం.లకు సమాచారం అందినట్లు వారు తెలియచేస్తున్నారని అన్నారు. సముద్రంలో తప్పిపోయిన వారి



కోసం అన్వేషింపు చర్యలు ముమ్మరం చేశామని మంగళవారం రెండు హెలీకాప్టర్లతో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసినట్లు ఎమ్మెల్యే పేర్ని నాని తెలిపారు. బుధవారం కాకినాడ సముద్ర పరిసర ప్రాంతాలకు నలుమూలల ప్రత్యేక బృందాలు రేయంబగళ్ళు వెతుకుతున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు చేపట్టామని... మత్స్యకారులు క్షేమంగా ఇంటికి వస్తారని ఆ భగవంతుడిని మనసారా వేడుకొంటున్నట్లు శాసనసభ్యులు పేర్నినాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో మచిలీపట్నం మాజీ జడ్పీటీసి సభ్యులు లంకె వెంకటేశ్వరరారావు ( ఎల్వీయార్ ), కరగ్రహారం మాజీ సర్పంచ్ నడకుదిటి వెంకటేశ్వరావు, స్థానిక నాయకులు శొంఠి ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఆంధ్ర ఎంఆర్పీఎస్

నరసరావుపేట.జూలై 6.(ప్రజాపాలన ప్రతినిధి ) :బాబు జగ్జీవన్ రామ్ 36వ వర్ధంతి సందర్భంగా ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక క్రిస్టియన్ పాలెం అంబేద్కర్ యూపీ మున్సిపల్ హై స్కూల్ లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి ని ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కాల్వ రవి మాట్లాడుతూ 30 సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలం కేంద్ర మంత్రి గా అనేక కేంద్ర మంత్రి పదవులు అవిరోదించిన భారత దేశంలోనే ఏకైక వ్యక్తి బాబు జగ్ జీవాన్ రామ్ అని రవి అన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులకు విద్య దానం చేసిన విద్య ప్రదాత బాబు జాగ్ జీవాన్ రామ్ పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించి ఎన్నో పేద కుటుంబాలలో ఆర్థిక అభివృద్ధిని నింపిన మన మాజీ భారత ఉప ప్రధాని బాబు జాగ్ జీవాన్ రామ్ వర్ధంతి ని జరుపుకోవడం చాలా సంతోషం అని ఆయన అన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాడానికి మన అందరం కృషి చెయ్యాలని అన్నారూ. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమాం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త స్వతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కి నివాళులు అర్పించటం చాలా సంతోషకరమని రవి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బుక్స్ పంచడం జరిగింది .విద్యార్థులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



శీలం మహి, కుంద రాజేష్,జంరాసి పల్లి విరయ్య,కాల్వ రాజ(న్యాయవాది) .అంబెద్కర్ యూపీ మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం ప్రసాద్ తదితరులు పాల్గున్నారు.



## హీరోతో పెళ్లిపై స్పందించిన హీరోయిన్!



సినిమా ప్రపంచం దూరం నుంచి చూడటానికి చాలా అందంగా కనిపిస్తూ ఉంటుంది. ఇక్కడి ప్రేమలు .. పెళ్లిళ్లను గురించి తెలుసుకోవడానికి బయట ప్రపంచం ఆసక్తిని కనబరుస్తూ ఉంటుంది. అందువల్లనే ఇక్కడ గాసిప్స్ ఎక్కువగా హల్ చల్ చేస్తుంటాయి. ముఖ్యంగా హీరోయిన్స్ ఇక్కడ గాసిప్స్ బారిన పడకుండా ఉండటం చాలా కష్టం. అలా ఈ మధ్య లావణ్య త్రిపాఠిపై కూడా ఒక ప్రచారం జరిగింది. ఒక హీరోతో ఆమె పెళ్లి జరిగిపోయిందంటూ చెప్పుకున్నారు. తన తాజా చిత్రమైన 'హ్యాపీ బర్త్ డే' ప్రమోషన్స్ లో ఆమె ఈ విషయాన్ని ప్రస్తావించింది. "నేను ఒక హీరోను పెళ్లి చేసుకున్నాననీ .. ఆ విషయాన్ని సీక్రెట్ గా ఉంచుతున్నాననే టాక్ వచ్చింది. అందులో ఎంతమాత్రం నిజం లేదు. నేను పెళ్లి చేసుకోలేదు .. ప్రస్తుతం దాని గురించి ఆలోచించడం లేదు. ప్రస్తుతం నేను నా కెరియర్ పైనే దృష్టి పెట్టాను. పెళ్లి చేసుకునే సమయం వచ్చినప్పుడు తప్పకుండా చేసుకుంటాను .. అప్పుడు అందరితో చెప్పే చేసుకుంటాను .. ఇదేం దాచవలసిన విషయం కాదే. సమయం వచ్చినప్పుడు ఈ విషయం పై స్పందించవచ్చనే వెయిట్ చేశాను. అందుకే ఈ విషయంలో ఇప్పుడు క్లారిటీ ఇస్తున్నాను. ఇక 'హ్యాపీ బర్త్ డే' సినిమా విషయానికి వస్తే .. ఈ సినిమాలో నేను 'హ్యాపీ' అనే పాత్రలో కనిపిస్తాను. 'అందాల రాక్షసి' తరువాత మళ్లీ ఇంత కాలానికి నేను టైటిల్ రోల్ చేసిన సినిమా ఇది. ఇది సర్రియల్ కామెడీ నేపథ్యంలో నడుస్తుంది. అందువలన ఇక్కడ సాధ్యాసాధ్యాల ప్రస్తావన ఉండదు .. లాజిక్ గురించి ఆలోచన చేయడం ఉండదు. అంతా కూడా ఒక ఊహాజనితమైన ప్రపంచంలో జరుగుతుంది. ఈ తరహా పాత్రలను ఇంతవరకూ చేయలేదు. లావణ్య కూడా కామెడీ చేయగలదని ఈ సినిమా నిరూపిస్తుంది. స్టార్ హీరోయిన్స్ రేసులో లేకపోయినందుకు నేనేమీ బాధపడటం లేదు. నాలో టాలెంట్ ఉండటం వల్లనే పదేళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నాననే సంతృప్తి ఉంది. నాకు రావలసినంత గుర్తింపు రాలేదనే అనుకుంటున్నాను .. ఎక్కడో ఏదో లోపం జరిగిందనే భావిస్తున్నాను. నా ఫస్టు సినిమాను రాజమౌళి గారి ప్రెజెంట్ చేశారు .. మళ్లీ ఆయన ఈ సినిమా ఫంక్షన్ లో నా గురించి మాట్లాడటం నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. ఈ నెల 8వ తేదీన విడుదలవుతున్న ఈ సినిమా తప్పకుండా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం ఉంది" అంటూ చెప్పుకొచ్చింది.

## మహేష్ ని జక్కన్న మూడేళ్ల పాటు లాక్ చేయనున్నారా .. ?



ప్రస్తుతం ఇండియాలోని మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్స్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు, జక్కన్న కాంబో మూవీ కూడా ఒకటి. కేఎల్ నారాయణ నిర్మాతగా శ్రీ దుర్గ ఆర్ట్స్ బ్యానర్ పై ఎంతో భారీ వ్యయంతో హై టెక్నీకల్ వాల్యూస్ తో ఈ మూవీ రూపొందనుంది. పాన్ ఇండియాని మించేలా పాన్ వరల్డ్ స్థాయిలో ఈ మూవీని తెరకెక్కించేందుకు జక్కన్న పక్కాగా ప్లాన్స్ రెడీ చేస్తున్నారట. ప్రస్తుతం ఈ మూవీ కోసం విజయేంద్రప్రసాద్ పవర్ఫుల్ స్టోరీ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. కీరవాణి మ్యూజిక్ అందించనున్న ఈ మూవీ వచ్చే ఏడాది సెకండ్ హాఫ్ లో మొదలు కానుండగా మొత్తంగా మహేష్ బాబు దీని కోసం మూడేళ్ళ పాటు పనిచేయనున్నారట. అయితే మధ్యలో షూటింగ్ గ్యాప్ లు తీసివేస్తే ఏడాదిన్నరకి పైగా చిత్రీకరణ కొనసాగనుందట . అలానే ఈ ఓవైపు ఈ భారీ మూవీ కోసం పలు హాలీవుడ్ భారీ టెక్నీకల్ సంస్థలతో కలిసి పనిచేయనున్నారట జక్కన్న . మొత్తంగా దీనిని బట్టి చూస్తుంటే నెక్స్ట్ త్రివిక్రమ్ సినిమా రిలీజ్ తరువాత సూపర్ స్టార్ మహేష్ సిల్వర్ స్క్రీన్ పై దర్శనమిచ్చేది మూడేళ్ళ తరువాతేనట. అయితే పక్కాగా ఈ మూవీకి సంబంధించి పూర్తి విషయాలు వెల్లడికావడానికి మరికొన్ని నెలల టైం పట్టనున్నట్లు తెలుస్తోంది.

## ఆదిపురుష్ రెండవ వాయిదా తప్పేలా లేదు!!



ప్రభాస్ హీరోగా బాలీవుడ్ లో రూపొందుతున్న భారీ మోషన్ గ్రాఫిక్స్ మూవీ ఆదిపురుష్. ఈ సినిమా షూటింగ్ ను పూర్తి చేసి నెలలు గడుస్తోంది. సినిమా కు సంబంధించిన గ్రాఫిక్స్ వర్క్ ను అంతర్జాతీయ స్థాయి వీఎఫ్ఎక్స్ సంస్థలతో చేయిస్తున్నారు. అద్భుతమైన విజువల్ వండర్ గా ఆదిపురుష్ ను తీసుకు వచ్చే ఉద్దేశ్యంతో దర్శకుడు ఓమ్ రౌత్ కాస్త ఎక్కువ సమయం తీసుకుంటు న్నాడు. ప్రభాస్ రాధేశ్యామ్ తో పాటు అంతకు ముందు వచ్చిన సాహెూ సినిమా కూడా నిరాశ పర్చడంతో అభిమానులు ఆదిపురుష్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పైగా ఈ సినిమా రామాయణ ఇతివృత్తం నేపథ్యంలో రూపొందుతున్నట్లుగా మొదటి నుండి వార్తలు వస్తున్నాయి. దాంతో సినిమా విడుదల అయితే ప్రభాస్ పాన్ ఇండియా సూపర్ స్టార్ గా మరోసారి తన స్థానంను పదిల పర్చుకుంటాడని అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఆదిపురుష్ ను ప్రకటించిన సమయంలోనే 2022 సంవత్సరం ఆగస్టు లో విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటన వచ్చింది. దాని ప్రకారం వచ్చే నెలలో సినిమా విడుదల అవ్వాలి. కాని కరోనా ఇతర కారణాల వల్ల సినిమా ఆలస్యం అవుతుందని అధికారికంగా ప్రకటన వచ్చింది. వచ్చే ఏడాది జనవరిలో సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా యూనిట్ సభ్యులు స్వయంగా ప్రకటించారు. సినిమా మొదటి వాయిదా సమయంలో అభిమాను లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సరే సినిమా విజువల్ వండర్ గా రావడంకు కాస్త ఎక్కువ తీసుకున్నా పర్వాలేదు అనుకున్నారు. కాని తాజాగా బాలీవుడ్ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం ఆదిపురుష్ కు రెండవ వాయిదా కూడా తప్పేలా లేదు అంటున్నారు. గ్రాఫిక్స్ వర్క్ అనుకున్నంత స్పీడ్ గా జరగడం లేదట. దాంతో సినిమా రెడీ అయ్యేందుకు ఇంకా ఎక్కువ సమయం పడుతుందని అంటున్నారు. ఈ ఏడాది చివరి వరకు సినిమా కు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చేయాల్సి రావచ్చు అంటున్నారు. దాంతో సినిమా వచ్చే ఏడాది జనవరిలో కాకుండా వచ్చే ఏడాది సమ్మర్ లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రభాస్ అభిమానులతో పాటు ఆదిపురుష్ కోసం ఎదురు చూస్తున్న ప్రతి ఒక్కరికి ఇది బిగ్ బ్యాడ్ న్యూస్ అనడంలో సందేహం లేదు.

## 'విజిల్ మహాలక్ష్మి' విజిల్ కొట్టించి తీరుతుందట !



టాలీవుడ్ లో అందం .. అదృష్టం ఫుల్లుగా ఉన్న యంగ్ హీరోయిన్స్ లో కృతి శెట్టి ఒకరు. ముద్దుగా .. ముద్దబంతిలా కనిపించే ఈ బ్యూటీ తెలుగు తెరపైకి అడుగుపెడుతూనే హ్యాట్రిక్ హిట్ కొట్టేసింది. నాలుగో సినిమాగా ఆమె నుంచి రావడానికి ఇప్పుడు 'ది వారియర్' రెడీ అవుతోంది. శ్రీనివాస చిట్టూరి నిర్మించిన ఈ సినిమాను తెలుగు .. తమిళ భాషల్లో లింగుసామి రూపొందించాడు. ఈ నెల 14వ తేదీన ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా కృతిశెట్టి మాట్లాడింది. " సినిమాల్లోకి రావడానికి ముందు నేను లింగుసామిగారి సినిమాలను చాలా ఇష్టంగా చూసేదానిని. ఆయన దర్శకత్వం వహించిన 'ఆవారా' సినిమాను రోజుకి రెండుసార్లు చూసేదానిని. అలాంటి ఆయన నుంచి ఫోన్ వచ్చినప్పుడు సంతోషంతో ఎగిరిగంతేశాను. ఈ సినిమాలో నా పాత్ర పేరు 'విజిల్ మహాలక్ష్మి' .. రేడియో జాకీగా కనిపిస్తాను. ఆడియన్స్ తో విజిల్ కొట్టించేలా ఉంటుంది. ఇక రామ్ విషయానికి వస్తే తను పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపిస్తాడు. ఇటు రేడియో స్టేషన్ .. అటు రైల్వే స్టేషన్ కి మధ్య మా లవ్ ట్రాక్ నడుస్తుంది. రామ్ తో సినిమా అనగానే నేను కాస్త కంగారు పడ్డాను. ఆయన ఎనర్జీ లెవెల్స్ గురించి .. డాన్సుల గురించి విన్నాను. ఆయన స్పీడ్ ను నేను మ్యాచ్ చేయగలానా? అని భయపడ్డాను. ఆయన సినిమాలు కూడా కొన్ని చూసిన తరువాతనే కెమెరా ముందుకు వెళ్లాను. ఆయన కోపరేట్ చేయడం వలన .. ఆ ఫ్లోలో మొత్తానికి బాగా చేశాననే అనుకుంటున్నాను. ఈ సినిమా నుంచి వదిలిన 'బుల్లెట్' సాంగ్ కీ అర్బన్ నుంచి .. 'విజిల్' సాంగ్ కి మాస్ ఆడియన్స్ నుంచి రెస్పాన్స్ వచ్చింది. లింగుసామిగారికీ .. నిర్మాత శ్రీనివాస్ గారికి సినిమా అంటే ఎంత ప్రేమ అనేది ప్రత్యక్షంగా చూశాను. ఇక ఆది పినిశెట్టి గారు ఈ సినిమాలో విలన్ గా చేశారు .. మా మధ్య కాంబినేషన్ సీన్స్ లేవు. కానీ ఆయనను నేను సెట్లో చూశాను .. ఆ తరువాత ఈ సినిమా చూశాను. బయట అంత కూల్ గా .. సాఫ్ట్ గా కనిపించే ఆయనేనా ఇంత క్రూరంగా నటించింది అని ఆశ్చర్యపోయాను. ఈ సినిమా తప్పకుండా పెద్ద హిట్ అవుతుందనే నమ్మకం నాకు ఉంది. అలాగే నేను చేసిన పాత్ర నాకు మరింత మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చింది.

## ఆయుష్మాన్ సినిమాతో సమంత బాలీవుడ్ ఎంట్రీ..?



సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అత్యంత ప్రజాదరణ పొందిన హీరోయిన్లలో సమంతా రూత్ ప్రభు ఒకరు. 'పుష్ప: ది రైజ్' చిత్రంలో ఊ అంటావా మావా అంటూ ఐటమ్ సాంగ్ తో నార్త్ లో ఊపేసిన సామ్.. ఇప్పుడు బాలీవుడ్ పై దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. దర్శక ద్వయం రాజ్ డీకే తెరకెక్కించిన 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్-2 వెబ్ సిరీస్ తో ఓటీటీలో ఎంట్రీ ఇచ్చిన సమంత.. తన పెర్ఫార్మన్స్ తో హిందీ ఆడియన్స్ దృష్టిని ఆకర్షిం చింది. ఈ క్రమంలో రెండు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ లో నటిస్తున్న అగ్ర కథానాయిక.. రెండు హిందీ సినిమాలకు సైన్ చేసినట్లు తెలుస్తోంది. హీరోయిన్ తాప్సీ పన్నూ నిర్మించే ఓ హిందీ ప్రాజెక్ట్ లో సామ్ నటించనుందని చాలా రోజులుగా వార్తలు వస్తున్నా యి. లేటెస్టుగా తాప్సీ ఈ విషయా న్ని ధృవీకరిం చడంతో ఈ చిత్రంతోనే సమంత బాలీవుడ్ లోకి అడుగుపెట్టనుందని అందరూ అనుకున్నారు. అయితే తాజా నివేదిక ప్రకారం సమంతా ఇప్పటికే తన డెబ్యూ హిందీ ప్రాజెక్ట్ కు సంతకం చేసింది. బాలీవుడ్ యంగ్ హీరో ఆయుష్మాన్ ఖురానా సరసన నటించాడని రెడీ అయింద ని తెలుస్తోంది. దినేష్ విజన్ మాడాక్ ఫిల్మ్స్ బ్యాంక్రోల్ చేయనున్న ఈ కమర్షియల్ ఎంటర్టైనర్ తో సామ్ హిందీ పరిశ్రమలో ఎంట్రీ ఇస్తుందని అంటున్నారు. 2023 చివరలో ఈ ప్రాజెక్ట్ ను విడుదల చేసేలా నిర్మాతలు ప్లాన్ చేస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దీని తరువాతే తాప్సీ ప్రొడక్షన్ లో సమంత సినిమా ఉండే అవకాశం ఉందని టాక్. ఇదే నిజమైతే ఆయుష్మాన్ ఖురానా వంటి హీరోతో చేస్తున్న సినిమా కావడంతో.. ఆమెకు ఇది సరైన బాలీవుడ్ లాంచ్ అవుతుందని అనుకోవచ్చు. ఇదిలా ఉంటే బాలీవుడ్ స్టార్ వరుణ్ ధావన్ తో సమంత ఓ వెబ్ సిరీస్ చేస్తున్నట్లు సమాచారం. 'సిటాడెల్' అనే హాలీవుడ్ యాక్షన్ స్పై థ్రిల్లర్ సిరీస్ కు ఇది ఇండియన్ వెర్షన్. రాజ్ %డ% డీకే ఈ ప్రాజెక్ట్ ని రూపొందిస్తున్నారు. ఇందులో వరుణ్ - సామ్ ఇద్దరూ గూఢచారులుగా కనిపించనున్నారు. 2023లో అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. అంటే బ్యాక్ టూ బ్యాక్ వరుణ్ ధావన్ - ఆయుష్మాన్ ఖురానా వంటి ఇద్దరు బాలీవుడ్ యంగ్ హీరోలతో సమంత స్క్రీన్ షేర్ చేసుకోబోతోందన్నమాట. అంతేకాదు గుణశేఖర్ దర్శకత్వంలో చేస్తున్న 'శాకుంతలం' సినిమా మరియు సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'యశోద' మూవీ పాన్ ఇండియా స్థాయిలో విడుదల అవుతాయిఇప్పటి వరకు దక్షిణాదిలో స్టార్ హీరోయిన్ గా రాణించిన సమంత.. ఇప్పుడు నార్త్ లో సత్తా చాటడానికి పర్ఫెక్ట్ ప్లాన్ తో వెళ్తోంది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ సరసన 'ఖుషి' అనే సినిమాలో నటిస్తోంది. అలానే తమిళ్ లో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ తో ఓ ప్రాజెక్ట్ కమిట్ అయింది. విజయ్ - శివ కార్తికేయన్ లతో సినిమాలు చర్చల దశలో ఉన్నాయని టాక్. ఇక 'అరెంజ్ మెంట్స్ ఆఫ్ లవ్' అనే హాలీవుడ్ ప్రాజెక్ట్ కూడా సమంత చేతిలో ఉంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
| --- | --- | --- |
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


## మహేష్ - త్రివిక్రమ్ మూవీ అంచనాలు అందుకోవడం ఖాయమట



సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ మూవీ సర్కారు వారి పాట ఎంతో పెద్ద సక్సెస్ కొట్టిన విషయం తెలిసిందే. పరశురామ్ పెట్ల తీసిన ఈ ప్రతిష్టాత్మక మూవీలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించారు. ఇక దీని తరువాత త్రివిక్రమ్ తో మహేష్ చేయనున్న ఆయన కెరీర్ 28వ సినిమాపై అందరిలో మంచి అంచనాలు ఉన్నాయి. హారికా హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై రాధాకృష్ణ నిర్మించనున్న ఈ భారీ మూవీ యాక్షన్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ మూవీలో పూజా హెగ్డే హీరోయిన్. అయితే ఈ మూవీకి సంబంధించి మొన్న స్టోరీ ఫైనల్ నారేషన్ ని మహేష్ కి వినిపించిన దర్శకుడు త్రివిక్రమ్ ఈనెల చివర్లో దీనిని మొదలెట్టనున్నట్లు తెలుస్తోంది. దాదాపుగా పదేళ్ల గ్యాప్ యువత మహేష్ , త్రివిక్రమ్ నుండి వస్తున్న మూవీ కావడంతో దీనిపై రోజు రోజుకి అందరిలో అంచనాలు మరింతగా పెరుగుతూ పోతున్నాయి. అయితే పక్కాగా అందరి అంచనాలు అందుకోవడం తోపాటు ముఖ్యంగా మహేష్ ఫాన్స్ కోరుకునే అన్ని అంశాలు ఉండేలా దర్శకుడు త్రివిక్రమ్ ఈ స్టోరీ రెడీ చేసారని, తప్పకుండా రిలీజ్ తరువాత మూవీ మంచి సక్సెస్ కొట్టడం ఖాయం అని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. మది ఫోటోగ్రఫి అందించనున్న ఈ మూవీలో మహేష్ క్యారెక్టర్ అదిరిపోతుందట.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com